పాడిపంటలకు పుట్టినిల్లు మైదుకూరు నియోజకవర్గం..!!

జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వ్యవసాయ, ఉద్యాన, పశుసంపదకు పుట్టినిల్లు అయిన మైదుకూరు నియోజకవర్గానికి.. రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన మైదుకూరు నియోజకవర్గ స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తో పాటు మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, జేసీ జి.గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా సంబందిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు సంతృప్తస్థాయిలో అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో వ్యవసాయ, మార్కెటింగ్ రంగాల అభివృద్ధితో పాటు.. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ముఖ్యమంత్రి రైతాంగానికి ఎంత ప్రాధాన్యతను ఇస్తున్నారో.. మైదుకూరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, అన్నదాతకు అన్నివిధాలా వెన్నుదన్నుగా నిలిచి.. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం అభినందనీయం అన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో ఎలా అమలు చేస్తున్నారో.. నియోజకవర్గ స్థాయిలో కూడా.. సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికా రుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన అధికారులు అర్హులైన వారందరికీ సంక్షేమ కార్యక్రమా లను అమలు చేసే దిశగా కృషి చేయాల న్నారు. పాడిపంటలు, పశుసంపద, మార్కెటింగ్ రంగాలను మరింత పటిష్టం చేసి మైదుకూరుకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని.. అందుకోసం అధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో కార్యదీక్షతో కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, బద్వేలు ఆర్డీవో వెంకట రమణ, ఎస్డీసీలు, నియోజకవర్గ పరిధిలోని మండల ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా జిల్లా అధికారి మనోరమ వెల్లడించారు. తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బోడేవారిపల్లె గ్రామంలో ఆమె ఆధ్వర్యంలో ఇంటింటా దోమల నివారణ కొరకు డిడిటి 50శాతం పిచికారీ చేసి, ఫీవర్ సర్వే. లార్వా సర్వే నిర్వహించి, మలేరియా డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మనోరమ మాట్లడుతూ జనవరి నుండి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 212 డెంగ్యూ కేసులు 5 మలేరియా కేసులు నమోదు అయ్యా యన్నారు. కేసులు నమోదు అయిన గ్రామాలలో దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా చూసుకోవాలని, అలాగే ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించాలి. పనికిరాని, వాడని వాస్తువులని ఇంటిపైన కానీ ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని పేర్కొన్నారు. కార్యక్రమములో అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, డాక్టర్ అరీఫుల్లా, డాక్టర్: రేష్మా,సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య, సిహెచ్ఓ రమణమ్మ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-వేంపల్లె: భారత కార్గిల్ యుద్ధంలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలే నివని ఎన్ఎస్ఎస్ యూనిట్-6 కార్య క్రమ అధికారి అనూషరాజ్ అన్నారు. వేంపల్లె మండలం ఇడుపుల పాయ సచివాలయ ఆవరణలో భారత్ కార్గిల్ యుద్దంలో సాధించిన విజయాన్ని పురస్కరించుకుని బుధవారం ట్రిపుల్ఐటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో కార్గిల్ విజయ్ దినాస్ నిర్వహించారు. అనూషరాజ్ మాట్లాడుతూ ప్రతి ఏటా జులై 26వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ న్నారు. కార్గిల్ విజయాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్ర మంలో సర్పంచు పివి చలపతి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిదండ్ల, పార్నపల్లె, కోమన్నూతల, మురారి చింతల గ్రామాలల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆర్డీవో వెంకటేసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ లక్ష్మినారాయణకు సూచించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పూర్తిగా సంసిద్ధంచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వైవియూలో ఆచార్యులుగా ముగ్గురికి పదోన్నతి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో సహ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ జి.కాత్యాయని (మ్యాథ్స్), డా. డి. విజయలక్ష్మి (మైక్రోబయాలజీ) డా.ఎం ఎం వినోదిని (తెలుగు) కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీం ద్వారా ఆచార్యులుగా పదోన్నతి లభించింది. అలానే కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డా. కె. శ్రీనివాసరావు సహ ఆచార్యులుగా పదోన్నతి పొందారు. ఈ నలుగురికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్యవైపు వెంకటసుబ్బయ్య నియామకపు పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మీ బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థుల, విశ్వవిద్యాల య అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైవియూ పి జి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, పూర్వపు కుల సచివులు ఆచార్య డి విజయ రాఘవ ప్రసాద్, ఐ క్యు ఏసి డైరెక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, ఆచార్య ఎన్సీ గంగిరెడ్డి పాల్గొని పదోన్నతులు పొందిన వారిని అభినందించారు.

కాలువ మీద సిమెంటు కాంక్రీటు ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక రాజీవ్ పార్క్ సమీపంలో కాలువ మీద కాంక్రీటు ఏర్పాటు చెయ్యటంపై యూత్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షుడు వెన్నపూస మధురెడ్డీ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక రాజీవ్ పార్క్ సమీపంలో కాలువపై నాసిరకం బండలు వేశారని జూలై 13న మీడియా ద్వారా నగర మునిసిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. కమీషనర్ స్పందించి వెంటనే కాలువపై నాసిరకం బండలు తొలగించి సిమెంటుతో నిర్మాణం చెయ్యటం చాలా సంతోషం అని మధురెడ్డి తెలిపా రు. వర్షాకాలం వస్తుంది కాబట్టి నగరంలో దారులన్నీ నీటితో మూసుకు పోతున్నాయి. కమీషనర్ వాటిపైన కూడా దృష్టి పెట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సాదిక్ పాల్గొన్నారు.

ఉద్యాన సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: ఉద్యాన సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి సాగు చేసుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చునని లక్కిరెడ్డిపల్లె ఉద్యాన శాఖ అధికారిని టి నాగమణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దిన్నెపాడు గ్రామంలో సాగుచేసిన పూల తోట పంటల తో పాటు, కూరగాయలు , లేత మామిడి తోటలు, ముదురు మామిడి తోటల్లో పునరుద్ధరణ వంటి కార్యక్రమాలపై కలికిరి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలతో కలిసి రైతులకు సూచనలు, సలహాలు యిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముదురు మామిడి తోటల్లో గాలి వెలుతురు వచ్చే విధంగా కొమ్మలు కత్తిరింపులు చేపట్టి పచ్చిగా ఉన్న సమయంలోనే మిల్లర్ తో కులు చేస్తే పచ్చి రొట్టె విధానం ద్వారా భూమికి సారవంతమైన ఎరువు అందుతుందన్నారు. శాస్త్రవేత్త బాల హుస్సేన్ మాట్లాడుతూ పూల తోటలు, కూరగాయల సాగులో నాణ్యత పెంచే యాజమాన్య పద్ధతులు పాటించడంతోపాటు కూరగాయలను ఆశించే పురుగులు , తెగుళ్ళ నివారణకు సరైన మా సమయంలో మందులు పిచికారి చేస్తే పంట దిగబడి పెంచుకోవచు న్నారు. కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యాన శాఖలో నీటి ఎద్దడి సమయంలో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు ఆయన క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ చైర్మన్ సుబ్బరాజు, ఉప సర్పంచ్ రఫిక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డీఈవో అక్రమాలపై విచారణ జరపాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి అక్రమ అరాచకాలపై విచారణ జరిపి వెంటనే విధులు నుండి సస్పెండ్ చేయాలని తెలుగు నాడు విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్ డిమాండ్ చేశారు.బుధవారం తెలుగుదేశం కడప పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశం లో వారు మాట్లాడుతూ కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా రాఘవరెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఏ ఒక్క కార్పొరేట్ విద్యా సంస్థను తనిఖీలు చేశారా అని వారు ప్రశ్నించారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యాసంస్థలు విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ఇంత వరకు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన ఆరోపిం చారు. డీఈఓగా సరైన బాధ్యతలు నిర్వహించక పోవడం వల్లనే చాలా పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో జీరో పర్సంటేజ్ వచ్చిందని ఆయన ఆరోపించారు. అంతే కాకుండా జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు పట్ల డీఈఓ స్థాయి అధికారి నోటికి వచ్చినట్టు బండ బూతులు తిడుతూ అగౌరపరచడం సరైన పద్ధతి కాదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కడప జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు డిఈఓ రాఘవరెడ్డి అక్రమాలపై విచారణ వెంటనే తన విధులను సస్పెండ్ చేయాలని లేనియెడల టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడప డీఈవో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ నాయకులు అఫ్జల్, టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అనిల్, ఉదయి, బిల్లా నవీన్, కృష్ణ, చంద్ర, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రత్యేక అధికారిగా జి.శివశంకర్ రెడ్డి నియామకం

విశాలాంధ్ర-కడప : కడప జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేక అధికారిగా జి.శివశంకర్ రెడ్డి నియమితుల య్యారు. ఈయన గతంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు శాఖకు అనంతపూర్ జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించి పదవీవిరమణ పొందారు. ఈయన మొట్టమొదటి నుంచి ఒకవైపు ఉద్యోగ బాధ్యతలను ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూనే, మరోవైపు సామాజిక స్పృహతో అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అలాగే రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన బ్లడ్ క్యాంపులలో చురుగ్గా పాల్గొన్నారు. ఈయన ఇప్పటివరకు 70 సార్లు రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలవడం విశేషం. సామాజిక కార్యక్రమాల్లో ఈయన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జి.శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలను జిల్లాలో మరింత విస్తరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడవచ్చని, కావున ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి రక్తదాన కార్యక్రమాల్లో విరివిరిగా పాల్గొనాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. వివిధ సందర్భాల్లో జరుగుతున్న రోడ్డు ఇతరత్రా ప్రమాదాల వలన ఎంతో మంది వికలాంగులుగా, క్షతగాత్రులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అప్పటికప్పుడు రక్తం కావాలంటే చాలా ఇబ్బందని, కావున ఈ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తాన్ని సేకరించి నిల్వ ఉంచడం ద్వారా ఆపదలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడేందుకు వీలుంటుందని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించిన జిల్లా కలెక్టర్, ఇన్చార్జి స్టెప్ సీఈవో, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని జి.శివ శంకర రెడ్డి అన్నారు.

ఓటరు వెరిఫికేషన్పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఓటరు వెరిపికేషన్పై అవగాహన కలిగి ఉండాలని టీడీపీ నియోజక వర్గ పరిశీలకులు బుగ్గయ్య చౌదరి అన్నారు. టీడీపీ ఇన్చార్జి బిటెక్ రవి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి రెడ్డి స్వగృహంలో మండల కన్వీనర్లకు, క్లస్టర్ ఇంచార్జ్ లకు ముఖ్య నాయకులకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని మండల కన్వీనర్లతో క్లస్టర్,యూనిట్ మరియు ముఖ్య నాయకులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటర్ వెరిఫికేషన్ పై అలాగే నూతన ఓటరు నమోదు కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నియోజకవర్గ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అలాగే భవిష్యత్తు కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమానికి పులివెందుల పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తొండూరు మండల కన్వీనర్ శివమోహన్ రెడ్డి, లింగాల మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి, పులివెందుల మండల కన్వీనర్ లక్ష్మి నారాయణరెడ్డి , సీనియర్ నాయకులు తూగుట్ల సిద్ధారెడ్డి, మద్దూరు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీలు రామకృష్ణారెడ్డి, గజేంద్ర రెడ్డి, టీడీపీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కంచి రెడ్డి,పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ సెల్ అధ్యక్షుడు బాలుడు, నియోజకవర్గ అధికార ప్రతినిధి శివ, యూనిట్ సభ్యులు అన్నారెడ్డి విశ్వనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉన్నతి కృష్ణారెడ్డి, బాబా, నల్లపురెడ్డిపల్లి నాయకులు జయరామిరెడ్డి,పులివెందుల మండల ఐటీడీపీ ఇంచార్జి మస్తాన్, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి చిన్నా, నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రఘు, షరీఫ్,పట్టణ బి.సి సెల్ రామంజులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల పంట సాగుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కొండాపురం: చిరుధాన్యాల పంటల సాగు, వాటి ప్రాముఖ్యత గురించి స్థాణిక రైతుభరోసా కేంద్రం రైతులు, రైతుభరోసా కేంద్రాల ఇంచార్జ్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ముద్దనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి రామాంజి నేయరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లడుతూ చిరు ధాన్యాల సాగు వల్ల రైతులకు పంట పెట్టుబడి తగ్గుతుందని, ప్రస్తుతం చిరుధాన్యాల పంటలైన రాగి, కొర్ర, సజ్జ, సాములు, అంటు కొర్రలు వంటి పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, మార్కెటింగ్ కూడ ఇబ్బందులు ఉండవని, ఇప్పుడు ఆరోగ్యం కోసం ప్రజలు ఇలాంటి ఆహారం కోరుకుంటున్నారని అన్నారు. వాటికి తోడు ప్రభుత్వం కూడ రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందజేస్తుందని, ఒకప్పుడు గ్రామాల్లో ఇలాంటి ఆహారం ఎక్కువగా తినేవారని, ప్రస్తుతం ఇప్పుడు స్టార్ హెూటల్స్లలో కూడ అలాంటి ఆహారం దొరుకుతుందంటే వాటి ప్రాముఖ్యత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని వివరించారు. ఈ సంవత్సరం ప్రభుత్వం కూడ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడంతో వాటి సాగు గురించి రైతులకు వివరించి ప్రతి రైతుభరోసా కేంద్రం పరిధిలో కనీసం 50ఎకరాలు సాగుచేసేలా రైతుల్లో అవగాహణ కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శోభన్బాబుతో కలిసి ఈ-క్రాప్ గురించి సిబ్బందికి సూచనలు చేశారు. గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయర్, ఆర్బీకే ఇంచార్జిలె కలిసి గ్రామాల్లో సాగు చేసిన ప్రతి పంటను ఈ-క్రాప్ ద్వారా నమోదు చేయాలని దాని ఆధారంగానే ఇన్పుట్ సబ్సిడీ, భీమా, పావలా వడ్డీ వంటివి పొందుతారని వివరించారు. అదేవిధంగా ఈకేవైసి కూడ చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్రెడ్డి, రమేష్, అశోక్కుమార్ పాల్గొన్నారు.

పింఛా పాఠశాల రికార్డు అసిస్టెంట్ మృతి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న నాదిల్లా హుస్సేన్ (32) మృతి చెందాడు. తండ్రి పేరు రాజా రహమతుల్లా పులివెందులకు ఎస్బిఐ కాలనీకి చెందిన వాసిగా పోలీస్లు గుర్తించారు. వివరలోకి వెళితే బుధవారం మధ్యాహ్నం బిసి హాస్టల్ పైన ఓల్డ్ స్టేట్ బ్యాంక్ పక్కన గల మిద్దె మెట్లపై మృతి చెందినట్లు తెలిపారు. ప్రక్కన షాపులో విచారించగా ఇతను మద్యానికి బానిసై రోజు తాగి తిరుగుతూ ఉండేవాడు అని చెప్పారు. ఇతను పింఛా జిల్లా ఉన్నత పాఠశాలలో రిజిస్టర్ అటెండర్ గా పనిచేస్తున్నాడని సమాచారం. ఇటీవల 10 రోజులు కిందట జాయిన్ అయ్యి ఒకటి రెండు రోజులు స్కూల్ కి వెళ్ళినట్లు తెలియజేశారు. ఈ విషయంపై వారి కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేసినట్లు పోలీసులు తెలిపారు.

విషయ పరిజ్ఞానాన్ని నవీకరించుకోవాలి

విశాలాంధ్ర-గాలివీడు: ఉపాధ్యాయులు కాలానుగుణంగా ఎప్పటికప్పుడు తమ విషయ పరిజ్ఞానాన్ని నవీకరించుకోవాలని గాలివీడు ఎంఈఓ-1 పిల్లి నాగరాజు పేర్కొన్నారు.బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలన్నారు.అనంతరం ఎంఈఓ-2 శ్రీనివాసులు మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు ప్రతినెలా నిర్వహిస్తూ పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతికి దోహదపడాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు వర్క్ షాప్ లో పాల్గొని తన మేధస్సుకు పదును పెంచాలని, విద్యార్థుల్లో కనీస అభ్యసన సమస్యలు తప్పనిసరిగా రావాలని అభిలాషించారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఆర్పీలుగా ఉపేంద్ర కుమార్,రామేశ్వర్, సి.రమణలు వ్యవహరించారు.

కార్యకర్తల ధైర్యం బత్యాల చెంగల్రాయుడు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ధైర్యం బత్యాల చెంగల్రాయ ుడు అని ఒంటిమిట్ట మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మంటపంపల్లి నివాసి ఉన్నం కిరణ్ స్వామి అన్నారు.బుధవారం అయన మీడియా తో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమి చెందినా సొంత కుటుంబాన్ని కూడా పట్టించుకోకుండా నిరంతరం కార్యకర్తలే తన సొంత కుటుంబంగా భావించి వారి కోసం పనిచేస్తున్న నిజమైన ప్రజా నాయకుడు బత్యాల అని అయన అన్నారు.ఎన్నికల్లో గెలిస్తే తిరిగే నాయకులను చూసాం కానీ ఓడిపోయిన తరువాత ఇంతలా తిరిగే నాయకున్ని రాజంపేటలో చూడలేదని ప్రజలు అనుకుంటున్నారని అయన అన్నారు.ఆరు మండలాలలో పటిష్టమైన నాయకత్వాన్ని తయారుచేసి వారి సహకారంతో పార్టీని రాజంపేటలో ఒకబలమైన శక్తిగా తయారు చేశారన్నారు. బలమైన బలిజ సామాజికవర్గానికి చెందిన నేత అయినా కూడా ఎక్కడ కూడా ఆ భావన రానీయకుండా అన్ని కులాలు,అన్ని మతాలను సమానంగా చూస్తూ రాజకీయ విలువలు పాటిస్తున్న నాయకుడు బత్యాల చెంగల్రాయుడు అని అందుకు నిదర్శనం ఆరు మండలాల పార్టీ అధ్యక్షుల ఎంపిక అని కిరణ్ స్వామి కొనియాడారు. పార్టీ ఆదేశించే ప్రతి కార్యక్రమం ఒక దీక్షతో చేస్తారని ప్రజావేదిక కూల్చివేత మొదలుకొని అయన చేపట్టిన నిరసన కార్యక్రమాలు అన్ని ఇన్ని కాదని, ముఖ్యంగా అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోయినప్పుడు అయన స్పందించిన తీరు అమోఘమని నిలువ నీడలేక సర్వస్వము కోల్పోయిన బాధితులను ప్రభుత్వం కంటే ముందే స్పందించి వారికీ వస్తుసాయం,ఆర్థిక సాయం చేసారని అయన అన్నారు.ఇక రాజంపేట ప్రజల బలమైన కోరికైన జిల్లా కేంద్రాన్ని దుర్మార్గంగా రాయచోటిలో పెడితే తీవ్రంగా వ్యతిరేకించి అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి ఉద్యమం నడిపిన తీరు ఒక చరిత్ర అని కిరణ్ స్వామి అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల పైన నాలుగు సంవత్సరాల్లో వందకు పైగా ప్రెస్ మీట్ లు పెట్టి ప్రభుత్వాన్ని తూర్పారబట్టారన్నారు. రంజాన్ సందర్భంగా అన్ని మండలాలలో ముస్లిం సోదర, సోదరిమనులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి తనకు అన్ని మతాలు సమానం అని చాటిచెప్పారన్నారు. యువకులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ అన్ని మండలాలలో క్రికెట్ ,వాలి బాల్ టోర్నమెంట్లు నిర్వహించారన్నారు.వివిధ సందర్భాలను పురస్కరించుకొని ఆరు మండలాల్లో కొన్ని వేల మందికి చీరలు,దుప్పట్లు పంచారని కిరణ్ స్వామి అన్నారు. ఇలా పార్టీ కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు సమాంతరంగా చేస్తూ వైసీపీ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొంటు అన్ని సర్వేల్లో రాజంపేటను జిల్లాలో గెలిచే మొదటి స్థానంగా బలంగా తయారు చేసారని అయన అన్నారు.రాజంపేట ప్రజలు బత్యాల చెంగల్రాయుడుకు ఓట్లు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బత్యాలకు టికెట్ కేటాయిస్తే భారీ మెజారిటీ తో గెలవటం ఖాయం అని కిరణ్ స్వామి అన్నారు.

28న జూనియర్ కళాశాలల బంద్ను జయప్రదం చేయండి:ఏబీవీపీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించి ఇంటర్ విద్యను పటిష్టం చేయాలని ఈనెల 28న రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల బంద్ కు పిలుపునిస్తూ బుధవారం పోరుమామిళ్లలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.మరీ ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కనీసం విద్యార్థులు చదువుకోడానికి పుస్తకాలు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందించి అదేవిధంగా మధ్యాహ్నం భోజన పథకాన్ని తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్రాండ్ పేరుతో విద్యా వ్యాపారం చేస్తున్న 'చైనా' (చైతన్య, నారాయణ) కళాశాలలు ఐఐటి, జేఈఈ, మెయిన్స్, నీట్, ఎంసెట్ లాంటి బ్రాండ్ల పేరుతో విద్య వ్యాపారాన్ని చేస్తున్నాయని వాటిని వెంటనే అరికట్టాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి నీట్, ఎంసెట్, ఐఐటి కోచింగ్ లను అనుభవం కలిగిన అధ్యాపకులతో వెంటనే ఖాళీగా ఉన్న 2 వేలకు పైగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఇంటర్ కళాశాలపై చర్యలు తీసుకొని అనధికార హాస్టలను మూసివేయాలన్నారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, నందు ,బ్రహ్మయ్య, అనువీణ,రమణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే మహిళలకు పెద్దపీట

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : తెలుగుదేశం పార్టీ హయాంలోనే మహిళలకు పెద్దపీట వేశారని మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి టీడీపీ ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం మహాశక్తి చైతన్య రథాన్ని గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఈడిగపల్లిలో రాష్ట్రానికి చంద్రబాబు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి వైసిపి వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అన్యా యాలు, అక్రమాలు, భూ కబ్జాలు, ఇసుక, ఎర్రచందనం లాంటివి ఎక్కువయ్యాయని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు 75 నియోజకవర్గాల్లో 7 వేల గ్రామాలలో 20 లక్షల మంది మహాశక్తి పథకాల గురించి వివరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుడి నాగవేణి, చంద్రకళ, సిద్ధక స్వాతి, మాజీ సర్పంచ్ రామకృష్ణ, వెంకటకృష్ణ, రామసుబ్బయ్య, వేణుగోపాల్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామాలమ్మ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని వెంగమరాజుపోడు గ్రామ సమీ పంలో వెలసిన శ్రీ రామాలమ్మ పుణ్యక్షేత్రము నందు బుధవారం మొదటి రోజు ముప్పాల హేమనవర్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సుగంధ, ద్రవ్యాలు పసుపు, కుంకుమ పసుపు కొమ్ములతో శతరుద్ర పురస్సర శత చండీ యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు శుక్రవారం వరకు జరగనున్నా యి. నారాయణ రాజుపోడు, అద్దెపల్లి, తడికలబైలు తదితర ప్రాం తాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శత రుద్ర పురస్సర శత చండీ యాగం కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అడ్వకేట్ అద్దెపల్లి వెంకట రామరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, చియ్యవరం సర్పంచ్ విష్ణుతేజరెడ్డి, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, కంపరాజు నాగేంద్రరాజు, ముప్పాల రాజశేఖర్రాజు పాల్గొన్నారు.

ఐటీ నిపుణులకు చేయూతనిస్తాం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలం పెద్దకారంపల్లెకు చెందిన మన్నూరు రామలక్ష్మమ్మ మరియు నారాయణరెడ్డిల కుమారుడు ప్రముఖ ఐటీ సంస్థలైనటువంటి హెచ్ఆర్ పండిట్, గ్యాట్టెక్ ఈ పబ్లిసింగ్, ఈ బుక్స్ టు గో, ప్రోవేస్ సంస్థల సీఈఓ మరియు ప్రెసిడెంట్ మన్నూరు కేకే రెడ్డి తన స్వగ్రామము పెద్ద కారంపల్లికి వచ్చిన సందర్భంగా మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశంలో తన ఊరి ఐటీ రంగ నిపుణులకు ఏవైనా సలహా సహాయ సహకారాలు గురించి అడగగా రాబోవు 2024 అమెరికా వీసా కోటాలో, అమెరికా వెళ్లాలనుకునే రాజంపేట మండలము ముఖ్యంగా పెద్దకారంపల్లె పంచాయతీ కి చెందినటువంటి ఐటీ రంగ నిపుణులకు తమ ఫౌండేషన్ స్పాన్సర్షిప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ విధంగా తన పుట్టిన ఊరి రుణం తీర్చుకోనడమే కాక తన భావితరాల ఐటి ఆశావహులకు తాను ఒక మూల స్తంభం లాగా ఉండబోతాము అని ప్రకటించారు. కాగా తన స్వగ్రామంలో కేకే రెడ్డి రెండు రోజులు ఉంటారని ఎవరైనా వ్యక్తిగతంగా సంప్రదించాలనుకుంటే పెద్దకారంపల్లిలోని తన స్వగృహం నందు కలువవచ్చునని అంతేగాక 9652789456 నంబరు నందు జనార్ధన్ రెడ్డిని మరియు 888 6003534 నంబర్ నందు అశోక్ రెడ్డిని సంప్రదించవచ్చున్నారు.

సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉద్యాశాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులలో చైతన్యం తీసుకురావాలని వైయస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ శ్రీధర్ సిబ్బందికి సూచించారు. బుధవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ శాఖ కార్యాల యంలో రైతులకు ఆర్బికే సిబ్బందికి జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యాన పంటలకు సేంద్రియ ఎరువులను తగిన మోతాదులో ఉపయోగించాలన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి కొత్త పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి. సుధాకర్, ఉద్యానశాఖ అధికారి వెంకట భాస్కర్, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) మేనేజర్ బాలసుబ్రమణ్యం, ఆర్ బి కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



ప్రొద్దుటూరులో ఒక్క ఇల్లు కూడ నిర్మించలేదు: టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేదల ఇళ్ల నిర్మాణం కోసం రూ.1000కోట్లు ఖర్చు చేశామని గొప్పలు చెబుతున్న ఎమ్మెల్యే ఏ ఒక్కరికి ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి వివరించారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నా కాలనీలకు దాదాపు రూ.1000కోట్లు ఖర్చు చేశామని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమ్మఒడి పథకం డబ్బులు పడటం లేదన్నారు. వర్షం వస్తే ప్రొద్దుటూరు అంతా బురదమయం, కాలువలు ఆధునీకరణ లేక విపరీతమైన దోమల బెడదలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికార దర్పంతో అహంకార పూరిత మాటలు మాట్లాడటం ఎమ్మెల్యేకు రాజకీయ భిక్షపెట్టిన వరదరాజుల రెడ్డిని రూ.100కోట్లు ఉంటేనే కామనూరుకు పరిమితం చేశానని మాట్లాడటం, రూ.1000కోట్లు ఉంటే వరదరాజుల రెడ్డిని కార్యకర్తను చేస్తానని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికయినా ఎమ్మెల్యే ఎదుటి వ్యక్తులకు గౌరవం ఇచ్చి మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ జబీవుల్లా, బాబుల్‌రెడ్డి, దస్తగిరి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మౌళిక సౌకర్యాల కల్పనకు ఎంపీ హామీ

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో శ్రావణమాసం పురస్కరించుకుని అందుకు భక్తులకు సంబం ధించిన మౌళిక సౌకర్యాల కల్పనకు కడప ఎంపీ అవినాష్‌రెడ్డి స్పష్టమైన హామీనిచ్చినట్లు ఈఓ ముకుందరెడ్డి తెలిపారు. ఈ విసయమై ఆయన బుధవారం ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మాట్లాడుతూ గండి శ్రావణమాసోత్స వాలకు ప్రత్యేకత ఉంద న్నారు. నాలుగు లేదా ఐదు శనివారాల పాటు నిర్వహించే ఉత్సవాలకు స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారన్నారు. మూడు లేదా నాలుగు శనివారాల ల్లో భక్తులతో గండిక్షేత్రం కిక్కిరిస్తుందన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. మెరుగైన సదుపాయాలలో భాగంగా భక్తులకు జర్మన్ షెడ్లు, మరుగుదొడ్డుల తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలంటూ టీటీడీ కార్యనిర్వహణాధికారికి సిఫార సు చేయమని ఎంపీని కోరామన్నారు. అందుకు ఎంపీ అవినాష్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని ముకుందరెడ్డి వెల్లడించారు.

మణిపూర్ ఘటనపై సీపీఐ నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అమానవీయ ఘటనపై బుధవారం సీపీఐ నేతలు నాలుగు రోడ్ల కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో రెండున్నర నెలలుగా హింసాకాండ కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. అక్కడి రెండు వర్గాల మధ్య చెలరేగిన వివాదం హింసకు దారితీసిందన్నారు. ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలు కొనసాగుతున్నాయని ఇది క్షమించరాని నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి భవానీ శంకర్‌తో పాటు రాధాకృష్ణ, ప్రతాప్, లీలాకృష్ణ, మాబుచాన్, నాగేంద్ర, సురేష్, దానం, చిరంజీవి, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



విశాలాంధ్ర-లింగాల: విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పట్ల సమీపం లోని ప్రతిభా గురుకుల పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార నాణ్యత విషయం లో రాజీ పడవద్దని, ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా విద్యార్థులకు మెను ప్రకారం ఆహారం అందించాలన్నారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు అందించే ఆహారం నాణ్యత గురించి, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అన్న అంశంపై ఆయన ఆరాతీశారు. కార్యక్రమంలో వార్డెన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల పరిశీలన కార్యక్రమం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ఉన్న గ్రామాల వారీగా ఓట్ల పరిశీలన కార్యక్రమాన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఓటర్ కార్డు పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. అందెలో భాగంగానే నర్సన్నపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిపోగు గంగయ్య, బీఎల్‌ఓలతో కలిసి ఓట్ల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టి దొంగ ఓట్లను ఏరివేతలో భాగంగా ఒక ఇంట్లో డబుల్ ఎంట్రీ, 18సంవత్సరాలు నిండిన వారికి ఓటు నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మైదుకూరు లోని టీడీపీ కార్యాలయంలో ఓటు నమోదు కార్యక్రమం ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మఠం అభివృద్ధి పనులపై చర్చ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని గ్రామాల వారిగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు ముత్యాల రామ గోవిందరెడ్డి మండల అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప జిల్లాలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయరామరాజు అధ్యక్షా జరిగిన సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూల సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉద్దేశించి బ్రహ్మంగారిమఠం అభివృద్ధి పనులపై గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు తాగునీటికి నూతనపైపు లైన్స్ ఏర్పాట్లు పనులు గ్రామాలలోవీది దీపాలు సిసి రోడ్లు అనేక సమస్యలపై మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘు రామిరెడ్డి ఈ సమావేశంలో చర్చించారు. మండల జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ మా మండలం ఎన్నుకున్న మండలంగా గ్రామాలు అభివృద్ధిలో భాగంగా కొన్ని కొన్ని సమస్యలను డ్రైనేజీ తాగునీటి కోసం పైపు లైన్ ఏర్పాట్లు ఆర్టిసి బస్టాండ్ నిర్మాణం ప్రధాన రోడ్లు బ్రహ్మంగారిమఠం నుండి బద్వేల్ కు సోమిరెడ్డి పల్లె బ్రిడ్జి నిర్మాణం గొడ్లవీడు బ్రిడ్జి పాపిరెడ్డి పల్లె బ్రిడ్జి పాటు మఠం లో భూ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు.

కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వ అహంకార వైఖరి

జిల్లాలో ఓటు అడిగే నైతిక హక్కును జగన్ కోల్పోయాడు

ప్రజల ఆకాంక్ష కడప ఉక్కు నెరవేరే వరకు పోరాటం: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆర్థికంగానూ, సాంకేతికంగానూ సాధ్యం కాదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి పరాకాష్టని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తీవ్రంగా విమర్శించారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసి గనులు, నీళ్లు, భూములు కేటాయించినప్పటికీ బ్రాహ్మణి యజమాన్యం పరిశ్రమ ఏర్పాటు చేయకుండా కేటాయించిన గనులను కొల్లగొట్టి, నిబంధనలను అతిక్రమించి అడ్డగోలుగా దొరికిపోయి పరిశ్రమ నిర్మాణం ఆగిపోయిందన్నారు. పరిశ్రమకు కేటాయింపులన్నీ రద్దుచేసి ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం జిల్లావ్యాప్తంగా పార్టీలకతీతంగా ప్రజలు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున సాగించిన పోరాటానికి నాటి యూపీఏ ప్రభుత్వం కడప ఉక్కు పరిశ్రమ రాష్ట్ర విభజన చట్టంలో చేర్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విభజన హామీలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కువ పార్లమెంట్ స్థానాలు తనకు ఇస్తే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కడప ఉక్కు పరిశ్రమ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, జాతీయ హోదా కలిగిన పోలవరానికి నిధులు, వెనకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోను దుగ్గిరాజపట్నం, రెవిన్యూ లోటు భర్తీ, విద్యా వైద్య రంగాల అభివృద్ధి ఈ అవసరమైన నిధుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటిన విభజన హామీలపై ఏ రోజు నోరెత్తి మాట్లాడలేని చేతగాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప రెండుకు రెండు పార్లమెంటు పదికి పది అసెంబ్లీ స్థానాలు కట్టబెట్టిన కడప జిల్లా ప్రజల ఆకాంక్ష ఉక్కు పరిశ్రమ స్థాపనకు కేంద్రంపై ఒత్తిడి చేసిన దాఖలాలు లేవన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టిన జగన్మోహన్ రెడ్డి జిల్లాలో ఓట్లు అడిగే నైతిక హక్కు కోల్పోయాడన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలైన రోడ్డు రైల్వే విమాన సౌకర్యంతో పాటు నీళ్లు కరెంటు 27 వేల ఎకరాల భూములు కలిగి ఉన్నప్పటికీ ఇవేవీ కేంద్ర ప్రభుత్వానికి కనిపించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.ఆంజనేయులు, నగర కార్యదర్శి వెంకట శివ, ఏఐఎస్ఎఫ్ వల్లరాజు, గిరిజన సమాఖ్య శంకర్ నాయక్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చంద్రబాబు చేసిన మేలు ఒక్కటీ లేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రైతులకు ప్రయోజనం కలిగించేలా ప్రతిపక్ష నేత చంద్రబాబు చేసిన ఒక్క కార్యక్రమం కూడా లేదని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. బుధవారం వైయస్‌ఆర్‌సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు మరణ శాసనం రాశారని విమర్శించడం దారుణం అన్నారు. అసలు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినప్పుడు, అలా ఇస్తే కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవాలని చంద్రబాబు చెప్పారన్నారు.14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్ర బాబు రైతుల కోసం ఫలానా పథకం తీసుకొచ్చానని చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయం, రైతాంగాన్ని ఆయన పూర్తిగా నిర్లక్ష్యం చేశాడని, టిడిపి పాలనలో ఆత్మహత్య చేసుకున్న రైతులు ఎంతో మంది ఉన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి కూడా చంద్రబాబుకు మనసు రాలేదని ,అలా ఇస్తే ఇంకొంతమంది చనిపోతారు అని చెప్పిన నీచుడు చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో గౌస్, నాసిర్ పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

విశాలాంధ్ర-సిద్దవటం : కొత్త మాధవరంకు చెందిన జనార్దన్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండటంతో బుధవారం అరెస్ట్ చేశామని సిద్దవటం ఎస్ఈబి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పురుషోత్తం బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త మాధవరం కుంచెందిన జనార్దన్ ముమ్మడి గుంటపల్లి క్రాస్ రోడ్ వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తుండటంతో తాము విధి నిర్వహణలో భాగంగా చూసి అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద నున్న 12మద్యం బాటల్స్ ను తీసుకొని అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని కోర్టులో హాజరు పరిచమన్నారు.

మట్టి నమూనా పరీక్షల ఆధారంగా అరటి సాగు చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: మట్టి నమూనా పరీక్షల ఫలితాల ఆధారంగా అరటి పంటను సాగుచేయాలని జాతీయ అరటి పరిశోధన స్థానం తిరుచునాపల్లి ప్రధాన శాస్త్రవేత్త జయభాస్కరన్ అన్నారు. మండల పరిధలోని నల్లపురెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రంలో బుధవారం హార్టికల్చర్ ఏడీ సుభాషిణి పులివెందుల అరటి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త సుశీల, వేంపల్లి ఉద్యాన అధికారి రెడ్డయ్య, పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో అరటి సాగు చేయు రైతు సోదరులకు గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ సర్టిఫికేషన్ మీద అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చే:శారు. జయ భాస్కరన్ మాట్లాడుతూ నమూనా పరీక్షల ఫలితాల ఆధారంగా అరటి పంటను చేయడం వల్ల తదనుగుణంగా అరటిలో ఎరువులు, సూక్ష్మ పోషకాలను వాడుకోవాలన్నారు. భూమిలో ఉండే పోషకాలను ఆధారంగా చేసుకొని ఎరువులు వేసుకుంటూ అరటిలో అధికంగా పెట్టే ఖర్చులను తగ్గించుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉద్యాన శాఖ ఏడి సుభాషిణి, శాస్త్రవేత్త సుశీల, ఎర్రబెల్లి గ్రామపంచాయతీ రైతు సోదరులు, రైతు భరోసా కేంద్ర ఉద్యాన వ్యవసాయ అసిస్టెంట్లు రాఘవేంద్ర ,హరి ,కీర్తన, రైతులు పాల్గొన్నారు.

రూ.48లకే జిలకర మసూరు బియ్యం



విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మిల్లర్లు, మండిమర్చంట్ అసోసియేషన్ ద్వారా కిలో రూ.48లకే జిలకర మసూరు బియ్యం అందజేయనున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డిటి గోవింద్ మోరే తెలిపారు. ఆయన మాట్లాడుతూ మనిసికి 10కిలోల చొప్పున బియ్యం అందిస్తార న్నారు. మార్కెట్లో బియ్యానికి రెక్కలు సామాన్య ప్రజలు తినలేక పోతున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కిలో బియ్యాన్ని 48 రూపాయలకే అందించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల ఇందులో భాగంగా అధికారుల ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో గర్ల్స్ కాలేజీ, సాయి నగర్, సుజాత హాల్ దగ్గర కౌంటర్లను ఏర్పాటు చేసి ఈ కౌంటర్లను గురువారం ఉదయం 10 గంటలకు ఆర్డిఓ వెంకటేశులు, మున్సిపల్ వైకాపా ఇన్ వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు బియ్యం కావాలనుకునేవారు ఆధార్ కార్డుకు 10 కేజీలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. బియ్యానికి వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిదండ్ల గ్రామా నికి చెందిన గంగిరెడ్డి మమత అను వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, బంధువుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇటీవల కడపునొప్పి తాళలేక మంగళవారం రాత్రి ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు వెల్లడించారు. భర్త గోవర్దన్‌రెడ్డి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఉగ్రవాదం ముసుగులో కశ్మీర్‌ను కబళించేందుకు పాక్ చేసిన కుటిల ప్రయత్నాలను ఎదుర్కొని భారత సైన్యం సాధించిన విజ యాన్ని కార్గిల్ దివస్‌గా జరుపుకుంటున్నామని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధాన ఆచార్యులు డా. జి. రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఎన్.సి.సి మరియు ఎన్.ఎస్.ఎస్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డా. నీలయ్య మాట్లాడుతూ భారత ప్రజలందరూ సుఖశాంతులతో ఉన్నా రంటే దానికి ప్రధాన కారణం నిద్రలేని రాత్రులు గడుపుతు భారతదేశానికి పహారా కాస్తున్న భారత సైనికులే అని అన్నారు. కావున భారతీయులందరూ వారి సేవలను గుర్తించుకొని గౌరవించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. సావిత్రి మాట్లాడుతూ విద్యార్థులందరూ భారత సైనికుల ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకొని తమ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా 30 ఆంధ్రా బెటాలియన్ పరేడ్ శిక్షకులు సుబేదార్ అశోక్‌కుమార్ మరియు బిస్నోలను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ మహేష్, అధ్యాపకులు డా.విజయ్ కుమార్, డా. రవిశేఖర్, డా. నరసింహారావు, డా. నాగేంద్ర, డా. శ్రీనిత, క్యాడెట్లు పాల్గొన్నారు.

అచ్చెంనాయుడిని కలిసిన మేడా పెద్దబాబు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడుని రాజంపేట నియోజక వర్గ మన రాజంపేట యువ నాయకులు మేడా విజయ శేఖర్‌రెడ్డి (మేడా పెద్దబాబు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం రాజకీయ పరిస్థితులను చర్చించారు.ఇటీవల పార్టీ జాతీయ అధ్యక్షు లు చంద్రబాబు నాయుడు ని కలిసిన సందర్భంగా నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశం అయిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి ఆహ్వానం మేరకు అచ్చెం నాయుడు స్వగృహంలో కలిసినట్టు మేడా విజయశేఖర్‌రెడ్డి తెలిపారు. రాజంపేట అసెంబ్లీ టికెట్ ఆశవాహుడిగా ఉన్న విజయ్ వరుసగా తెదేపా నాయకులను కలుస్తున్నారు.ఇదే సందర్భంగా అచ్చెం నాయుడి ఆహ్వానం మేరకు విజయవాడలోని ఆయన స్వగృహంలో సుమారు గంట పాటు పాలు రాజకీయ విషయాలు చర్చించడం, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుందాం అని అచ్చెం నాయుడు తెలిపినట్టు మేడా విజయ తెలిపారు. రాజంపేట అసెంబ్లీ టికెట్ తనకు ఇస్తే తప్పక రాజంపేటను చంద్రబాబు బహుమతిగా అందిస్తాని రాష్ట్ర అధ్యక్షుడికి మాట ఇచ్చానని మేడా విజయ్ తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట మాల మహానాడు ఈశ్వర్, తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దొన్ను దొర, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ నాయక్, మాజీ రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయ్ సాగర్, తెలుగు యువత రాజంపేట అధ్యక్షులు రాము యాదవ్, జిల్లా మాజీ టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆది శేషారెడ్డి, ఒంటిమిట్ట మండల యువ నాయకులు తులసీ దిలీప్‌కుమార్, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభ కార్యక్రమంపై సమీక్ష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నేడు ప్రారంభంకానున్న ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంపై పట్టణ అసెంబ్లీ కన్వీనర్ గెర్రె శ్రీనివాసులు బుధవారం సమీక్ష చేశారు. సమృద్ధి కేంద్రాల నిర్వాహకులను కలిసి నేడు చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈ కేంద్రాలపై వారికి అవగాహణ కల్పించాలని సూచించారు. అలాగే ప్రధాన మోడి ప్రసంగాన్ని వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు సుబ్రమణ్యం, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగరాజు, డాక్యుమెంట్ ప్రిపరేషన్ జిల్లా అధ్యక్షులు శరత్‌బాబు, రామచంద్రుడు, వద్ది సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకే అధిక ప్రాధాన్యత

'దిశ', ట్రాఫిక్, కడప డీఎస్పీ కార్యాలయాల తనిఖీలో కర్నూల్ రేంజ్ డీఐజీ



విశాలాంధ్ర-కడప : నగరంలోని 'దిశ', ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను, కడప డి.ఎస్.పి కార్యాలయాన్ని కర్నూలు రేంజ్ డి.ఐ.జి ఎస్. సెంథిల్ కుమార్, జిల్లా ఎస్.పి అన్బురాజన్‌తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. డి.ఐ.జి మాట్లాడుతూ మహిళలపై నేరాలకు సంబంధించి కేసులను త్వరితగతిన దర్యాప్తు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖలు మహిళల భద్రతే ప్రాధాన్యతగా పనిచేస్తున్నాయని డి.ఐ.జి తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కేసులను పరిశీలించి పలు సూచనలు చేశారు. 'దిశ' యాప్ మహిళలందరూ డౌన్ లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ : నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను కర్నూలు రేంజ్ డి.ఐ.జి ఎస్.సెంథిల్ కుమార్, జిల్లా ఎస్.పి అన్బురాజన్‌తో కలిసి తనిఖీ చేశారు. డి.ఐ.జి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు భద్రతకు సంబంధించి ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాధాన్యతను వివరించాలన్నారు.

కడప డి.ఎస్.పి కార్యాలయ తనిఖీ: కడప డి.ఎస్.పి కార్యాలయాన్ని డి.ఐ.జి తనిఖీ చేశారు. కడప సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎర్ర చందనం అక్రమ రవాణా నిరోధానికి చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి స్మగ్లింగ్ పై నిఘా ఉంచి అరికట్టాలన్నారు. 'దిశ' డి.ఎస్.పి రమాకాంత్, కడప డిఎస్పి షరీఫ్, ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం సోదరులతో ఎమ్మెల్సీ సమావేశం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి నివాసంలో పోరుమామిళ్ల పట్టణ ముస్లిం సోదరులు సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రంగసముద్రం పంచా యతీ పరిధిలో ఉన్న ఈద్గా కు ప్రహరీ గోడ మరియు ముస్లిం సోదరులకు కమ్యూనిటీ హాల్ గురించి అడగడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు పేదరికంతో ఎంతో వెనుకబడి ఉన్నారన్నారు. కావున మీరు విద్యలో మంచిగా రాణించి ఉన్నత స్థాయిలో ఎదగాల న్నారు. అలాగే ఈద్గాకు సంబంధించి ప్రహరీ గోడను వీలైనంత త్వరగా పనులు చేపట్టే దానికి కృషి చేస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ గురించి మాట్లాడుతూ కలెక్టర్‌తో చర్చించి పరిష్కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మాజీ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, అంజిమన్ కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాషా, అల్లా, పోరుమామిళ్ల , రంగసముద్రం పంచాయతీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి డాక్టర్ వరప్రసాద్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేదల పాలిట పెన్నిధిగా పేరు తెచ్చుకున్నారు. పులివెం దుల పట్టణంలో ఆయన అభిమానులు బుధవారం వరప్రసాద్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పులివెందుల పట్టణంలో నివాసముంటున్న వరప్రసాద్ అనేక సామాజిక సేవ లందిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా కరోనా వంటి విపత్కర సమ యంలో వరప్రసాద్ అందించిన సేవలు అమోఘ మని ఆయన అభిమాను లు వెల్లడించారు. కరోనా సమయంలో అన్ని వర్గాల ప్రజలకు నిత్యావసరాలను అందించే విషయంలో వరప్రసాద్ చూపిన ప్రత్యేక చొరవ ప్రశంసనీయం. వైఎస్ కుటుంబ సభ్యుల కు వెన్నుదన్నుగా ఉంటూ వస్తు న్నారు. ప్రతి ఏటా ఇదే తరహాలో వరప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని అభిమానులు, బంధువులు, స్నేహితులు ఆకాంక్షించారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నర్సన్నపల్లె గ్రామానికి చెందిన సోమిరెడ్డిపల్లె చిన్న ఓబయ్య(50) అనే వ్యక్తి మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు. ఆయన గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వార్డు మెంబరుగా ఉండేవాడు. ఆయన కొంత ప్రజాసేవలో ఉంటూ పేదలకు సహాయ సహకారాలు చేసేవాడని హఠాత్తుగా గుండెపోటుతో మృతిచెందడంతో గ్రామంలో విశాదఛాయలు అలుముకున్నాయి. ఆయనకు పలువురు నివాళులు అర్పించారు.

సెలవు అనేది హక్కు కాదు:ఎంఈఓ

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : సెలవు అనేది హక్కు కాదు అవసరం కోసం వాడుకునే వెసలబాటు మాత్రమే అని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి వెంకటసుబ్బయ్య అన్నారు. ఒంటిమిట్ట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమిట్టలో బుధవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశాల రెండవ రోజు రెండవ మండల విద్యాశాఖ అధికారి డి.ప్రభాకర్‌తో ఆయన కలిసి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడం వల్ల ఉన్నత తరగతులలో సులువుగా విద్యను అభ్యసిస్తారని అన్నారు. ప్రభుత్వము ప్రతి విద్యార్థికి 2500 రూపాయలు ఖర్చు పెట్టి జగనన్న విద్యా కానుకలను పంపిణీ చేసిందని అన్నారు. వాటిని ప్రతి ఒక్కరూ వినియోగిం చేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలలోనే ప్రతి ఒక్క ఉపాధ్యా యుడు లెసన్ ప్లాన్ తప్పనిసరిగా నమోదు చేయాలని, టీచర్ డైరీని కూడా వ్రాయాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమము సక్రమంగా విద్యార్థులకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఉపాధ్యాయులు సెలవుల విషయములో మండలం వారీగా కేవలము 10% మాత్రమే ప్రతిరోజు సెలవులు మంజూరు చేయడం జరుగుతుం దని అన్నారు. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులకు సెలవుల విషయంలో సహకరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు మంచిగా మాణిక్యాల మెరిసే వారు ఉన్నారని, దీనికి ఉదాహరణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరంలో విద్యను అభ్యసించిన అవ్వారు చందనాయే అని అన్నారు. ఇలాంటి విద్యార్థులను ఆదర్శంగా చూపించి వారిలో అభిరుచిని పెంపొందించాలని పాఠశాలలోని విద్యార్థులకు కోరారు. ఉపాధ్యాయులు సిలబస్‌ను దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులకు అర్థమంతమైన రీతిలో బోధించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఇప్పటినుండే పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి పాఠశాలలో వందకు వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మమ్మ, మండల పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

పార్టీలో పని చేసిన వారికి సముచిత స్థానం :ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర -రాజంపేట: పార్టీకోసం కష్టపడి పనిచేసే వారికి వైఎస్సార్ సీపీలో సముచిత స్థానం ఉంటుందని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. రాజంపేట పట్టణ కేంద్రానికి సాయినగర్ కు చెందిన ఎల్.సుజాతమ్మ పట్టణ వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా బుధవారం రాజంపేట ఎమ్మెల్యే కార్యాలయం నందు రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా సుజాతమ్మను ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి మందరం వేణుగోపాల్ రెడ్డి, కాజా మొద్దీన్, మురళి ఆచారి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో వంద శాతం విద్యార్థులు నమోదయి ఉండాలి

విశాలాంధ్ర - రామాపురం : ప్రభుత్వ పాఠశాలతో పాటు కస్తూర్బా గురుకులం ఆదర్శ పాఠశాలల్లో 100% విద్యార్థుల నమోదు కు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి సుస్మిత తాసిల్దార్ అరవింద్ కిషోర్ అన్నారు. మండలంలోని కస్తూర్బా ఆదర్శ గురుకుల పాఠశాలను మండల అధికారుల బృందం బుధవారం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతవరకు పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఎంత శాతం జరిగిందని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బడి ఈడు వయసు గల బాల బాలికలు అందరూ పాఠశాలలో విద్యార్థులుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని వారు సూచించారు అలాగే జగనన్న గోరుముద్ద పౌష్టికాహారం మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం సక్రమంగా ఉండాలన్నారు. దీంతోపాటుగా విద్యార్థులకు క్రమశిక్షణ ఉండేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శివ శంకర్ ఎంఈఓలు రామకృష్ణుడు జయచంద్ర ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి ఆత్మరక్షణ విద్య అవసరం: డాక్టర్ ఎన్.సేతు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లెలో జరిగిన ఆత్మరక్షణ పోటీలలో విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచడం జరిగింది. బుధవారం విజయబారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నందు మెడల్స్ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు విద్యార్థులను అభినందించారు. అలాగేకరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్ సురేష్, కరాటే మాస్టర్ మణి సాయి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ విద్య పోటీలలో విజయకేతనం ఎగురవేసిన విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కరాటే మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ ఆత్మరక్షణ విద్య పోటీలలో విజయభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటి 11 గోల్డ్ మెడల్, 5 సిల్వర్ మెడల్, 6 బ్రాన్జ్ మెడల్స్ కైవసం చేసుకున్నారని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఇచ్చిన ప్రోత్సాహం, కరాటే మాస్టర్ సురేష్ ఇచ్చిన కోచింగ్ పథకాలు సాధించడానికి కారణమైందని కొనియాడారు.

వేదవ్యాస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: టిఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర -రాజంపేట : విద్యార్థిపై దాడి చేసిన వేదవ్యాస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రాజంపేట టిఎన్ఎస్ఎఫ్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంలోని ఎస్ ఎస్ కాలనీ దగ్గర ఉన్న వేదవ్యాస్ స్కూల్ నందు నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిపై విచక్షణ కోల్పోయి ఉపాధ్యాయుడు చదవలేదనే కోపంతో విద్యార్థిని వాతలు పడేవిధంగా కొట్టడం దారుణమన్నారు.అధిక ఫీజులు వసూలు చేసుకుంటూ,కనీస మౌలిక సదుపాయాలు లేకుండా,విద్యార్థులకు రక్షణ లేకుండా పాత బిల్డింగ్ నందు విద్యాబోధన చేస్తున్నారన్నారు. అంతేకాకుండా తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ఘటనపై స్పందిస్తూ పూర్తిస్థాయిలో విచారణ జరిపించి పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయించి చర్యలు చేపట్టాలని టిఎన్ఎస్ఎఫ్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

మిట్స్‌లో కార్గిల్ విజయ దివాస్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి మిట్స్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (యన్.సి.సి) వారు కార్గిల్ విజయ్ దివాస్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కారక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. కమల్ బాషా మాట్లాడుతూ మే-జులై 1999 లో కార్గిల్ డిస్ట్రిక్, కాశ్మీర్ లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన నాలుగో భీకర సంగ్రామంలో పాకిస్థాన్ ఆక్రమించు కున్న టైగర్ హిల్స్ ను స్వాధీన పరుచుకొని భారత దేశ ఔన్నత్యాన్ని మరియు దేశం యొక్క కీర్తి పతాకాన్ని ఎగరవేసి ప్రపంచ దేశాలకు భారత దేశ సైనిక సత్తాను తెలియజేసిన భారత త్రివిధ దళాలకు శిరస్సు వంచి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి క్యాడెట్స్ కు కార్గిల్ యుద్ధం జరగడానికి కారణాలు మరియు తదనంతర పరిస్థితులను వివరించుతూ అందులో వీరోచితంగా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి దేశ సమ్యగ్రతను కాపాడిన కెప్టెన్ విక్రమ్ బాత్రా సేవలను కొనియాడుతూ భారత సైన్యంలో అత్యున్నత పురస్కారంమైన పరమవీర చక్ర గ్రహీతగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భారత దేశానికీ తమ ప్రాణాలని సైతం అర్పించిన యుద్ధ వీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి లెఫ్ట్ నెంట్ డాక్టర్ యన్.నవీన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లితే బిఎల్ఓలదే బాధ్యత

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓటర్ నమోదుకు సంబంధించిన జాబితాలో ఎటువంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని తాసిల్దారు బి.రామమోహన్ బిఎల్ఓ లను మండలంలో జరుగుతున్న ఓటు నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తాహశీల్దారు తనిఖీలు చేస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదులో జాగ్రత్తలు పాటించడంతోపాటు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లితే బిఎల్ఓ లదే ప్రధాన బాధ్యత అన్నారు. మృతి చెందిన వారి ఓటు, వివాహమై వేరే ప్రాంతానికి వెళ్లిన వారి ఓట్లు గుర్తించి తొలగించాలని ఆదేశించారు. బిఎల్ఓ లు నిష్పక్షపాతంగా ఓటర్లను గుర్తించి అనర్హులను తొలగించి నిజాయితీగా ఓటర్ తనిఖీ చేయాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు నమోదు చేయాలన్నారు. ఓటు నమోదు చేసే సమయంలో తప్పనిసరిగా ఇంటి నెంబరు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీల నుండి విమర్శలకు తావివ్వకుండా జాగ్రత్తగా ఓటు నమోదు చేయాలన్నారు. వాలంటీర్ల ప్రమేయం ఉండరాదన్నారు.

మొహరం ఉత్సవానికి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులకి ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటి : చిన్నమండం టౌన్‌లో శనివారం నిర్వహిస్తున్న హజరత్ గంధపు పీరు వారి పీర్ల పండుగ కార్యక్రమాన్ని ఈసంవత్సరం నిర్వహిస్తున్న న్యాజి ఏజాస్ అలి ఖాన్, కమిటీ సభ్యులు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబుని తన కార్యాలయంలో కలిసి పీర్ల పండుగ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను బుధవారం అందజేసి ఆహ్వానించారు ఈకార్యక్రమంలో మయాన ఇర్షాద్ ఖాన్,సుగవాసి శ్రీనివాసులు, గౌస్ సాబ్,సాదక్ అలి ఖాన్,ముషయద్ అలి ఖాన్,బాబ్జీ, ,సైఫుల్లా ఖాన్, వాజిద్ ఖాన్,బడిశెట్టి రవి,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:చిన్నమండెం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ సమీపంలో బుధవారం అన్నపూర్ణ మల్టీ స్పెషల్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మాజీ జెడ్ పి వైస్ ఛైర్మన్ దేవనాథ్ ప్రారంభించారు ఈ వైద్య శిబిరం దాదాపు 152 మందికి అన్ని రకాల పరీక్షలు, షుగర్, బీపీ, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ రెడ్డి,మహేశ్వరు రెడ్డి, సర్పంచులు ముసల్ రెడ్డి,లక్ష్మీ రెడ్డి,నజీర్ ఆహామదు,ఆఫ్రోజ్,ఎంపీటీసీలు ఎజాష్ అలీ ఖాన్,శ్యామ్ చంద్ర, గౌస్ సాబు, జేసిఎస్ మండల ఇంచార్జ్ అంజనప్ప, జయశంకర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న హౌసింగ్ లేఔట్‌లలో మౌలిక వసతులు కల్పించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జగనన్న హౌసింగ్ లేఔట్ లలో మౌలిక వసతులు కల్పించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై హౌసింగ్ అధికారులతో సమక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను చేపడుతుందన్నారు. జిల్లాలోని ప్రతి లేఔట్ కు నీటి సౌకర్యం, విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, హౌసింగ్ ఈఈలు, డీఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు

ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి:ఏఐటియుసి

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆప్కాస్‌లో విలీనం చేసిన కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్న రాయితీలన్నీ ఆప్కాస్ వర్కర్స్ కు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు .మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు కొరత తీర్చాలని, ఆప్కాస్ లో ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తదితర అంశాల గురించి చర్చించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ. మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పనిముట్లు కొరత ఏర్పడిందని, సిబ్బందికి తగినంత పనిముట్లు లేనివన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు కార్మికులపై ఒత్తిడీలు తీసుకువస్తున్నారని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులకు ఆప్కాస్ లో విలీనం చేసిన కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని,ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింప చేస్తున్న రాయితీలన్నీ ఆప్కాస్ కార్మికులను వర్తించేలా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమస్ఫూరితో కార్మికులు చలో విజయవాడ కార్యక్ర మానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పృథ్వీరాజ్,వాసు,మధు,భాగ్యమ్మ, నరసింహులు, నాగరాజు, ఉమా, నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బాధ్యతాయుతమైన స్థానంలో వుండి అనుచిత వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర గృహ భవనాల శాఖ మంత్రి జోగి రమేష్ కు సరికాదని కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుద్దా శరత్ బాబు అన్నారు. బుధవారం అయన విలేఖర్లతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై మంత్రి జోగి రమేష్ మొన్న మాట్లాడిన విధానం మనోభావాలను దెబ్బతీసేలా వుందన్నారు. ఒక భాద్యత యుతమైన స్థానంలో ఉన్నానని మరచి అనుచితంగా మాట్లాడారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు,దోపిడీలు జరుగుతున్నాయని రాష్ట్రంలో ప్రజలు మొత్తుకుంటున్నా అవేవీ మీరు పట్టించుకోకుండా జగన్ బాజన చేసుకుంటున్నారని అన్నారు. మీ ప్రవర్తన ఇలాగే వుంటే కాపులే మీకు సరైన బుద్ధి చెప్తారని తెలిపారు.

ఉన్నత చదువులతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల వ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీల్లో ఎమ్మెన్నార్ నేషనల్ కాలేజ్, ఎంకేఆర్ జూనియర్ కాలేజ్, కస్తూర్బా గాంధీ జూనియర్ కాలేజీల నందు చదువు పట్ల, విద్యార్థులు భవిష్యత్తు పట్ల, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సు స్పెషల్ ఆఫీసర్, పశువర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ గుణశేఖర్ పిళ్లై మాట్లాడుతూ చదువు పట్ల ప్రతి విద్యార్థి భక్తిశ్రద్దలు కలిగి ఉండాలని అలాగే ఒత్తిడి లేకుండా విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థినిలు విద్యార్థులు బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని అలాగే చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్రయ్య, మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాయక్, ఎంఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, ఎంకేఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, కస్తూర్బా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ శృతి, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డ అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-పీలేరు : తల్లీబిడ్డ అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్సై నరసింహుడు బుధవారం తెలిపారు. పీలేరు పట్టణం యల్లమంద క్రాస్ ప్రాంతానికి చెందిన చీపాటి వేంకటేశ్వరరెడ్డి భార్య అశ్విని (22), నెల వయసున్న కుమార్తెతో ఈ నెల 19వ తేదీన ఇంటి నుంచి బయటకు వచ్చి అదృశ్యమైంది. బంధువులు, తెలిసినవారి ఇళ్ల వద్ద విచారించినా ఫలితం లేకపోయింది. ఈ మేరకు బాధితురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

భూ ఆక్రమణలపై ఉపేక్షించం

పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలం దురాక్రమణ

విశాలాంధ్ర- పీలేరు : తిరుపతి రోడ్డు లో పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలం దురాక్రమణ, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం పైన ఫిర్యాదులు రావడం పై అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ప్రభుత్వ డీకేటీ భూముల ఆక్రమణలపై ఎంతటివారున్నా ఉపేక్షించకుండా.. శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా జేసీ ఫర్హాన్ అహ్మద్ స్పష్టం చేశారు. ఆయన పీలేరు మండలం గూడరేవుపల్లె పంచాయతీ పరిధిలోని ఆక్రమిత భూములను పరిశీలించారు. నూనె విత్తుల కర్మాగారం. ఆవరణం ప్రహరీ అనుకుని ఉన్న సర్వే నంబరు 198, 780/4 లోని ప్రభుత్వ భూములను కొందరు అక్రమార్కులు చదును చేసి ఆక్రమించడానికి యత్నించారు. ఈ భూముల రికార్డులను పరిశీలించారు.

భవన కార్మికునికి

బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ చేయూత



విశాలాంధ్ర-పీలేరు: భవన కార్మికునికి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ చేయుత ఇవ్వడం జరిగిందని పీలేరు బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం (కన్నా)తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు భవన కార్మికుడు ఆనంద్ అనే (మేస్త్రి)నీ కలవడం జరిగిందని అన్నారు. అతనికి ఒక కిడ్నీ లేకపోవడం బర్రి వేముకలు విరగడం కుడి చెయ్యి ఫేక్చర్ అవ్వడంతో అతనికి తోటి కార్మికులందరం కలిసి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు.కార్మికులు అందరు కలిసి10500 ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగిందని అన్నారు.

2024 ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవు

రాజంపేట జనసేన ఇన్చార్జి మలిశెట్టి

విశాలాంధ్ర - రాజంపేట: 2024 ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్లు కూడా దక్కవని రాజంపేట జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ అన్నారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను, ప్రతిపక్ష పార్టీ నాయకులను తిట్టడమే పనిగట్టుకున్న వైసిపి మంత్రులకు, ఎమ్మెల్యేలకు వచ్చే ఎన్నికల్లో వైసీపీ కి డిపాజిట్లు కూడా దక్కవని ధ్వజమెత్తారు. మంగళవారం పెడన ఎమ్మెల్యే గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు,లోకేష్ బాబులను తీవ్ర పదజాలంతో పరుష పదాలతో మాట్లాడటంపై తీవ్రంగా ఖండించారు. కేవలం ప్రజలను మభ్యపెట్టి తప్పుదావలో ప్రభుత్వాన్ని నడిపించడమే ధ్యేయంగా వైసిపి ప్పాలన ముందుకు సాగుతుంది తప్ప పేద ప్రజలకు ఈ ప్రభుత్వంలో ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, వీరయ్య, ఆచారి, గోపి, హేమంత్, పెంచలయ్య, రాఘవ ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

కె వి.పల్లి మండల డిఆర్డిఏ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కె.వి. పల్లి మండలం డిఆర్‌డిఏ (వెలుగు) మండల సర్వసభ్య సమావేశాన్ని ఘనంగా డిఆర్డిఏ ఏసి రూతు మరియు ఏ పి ఎం చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సభ్యులు పాల్గొనడం జరిగింది ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ ప్రాసెసింగ్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారానికి ఆధునిక సాంకేతికత జోడించి వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించాలని అలాంటి వారికి ఇది ఒక మంచి అవకాశం అని అయితే ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశమే ఈ పీఎంఈ పథకమని వ్యాపారంలో అన్ని విధాలుగా తోడ్పడి ఆధునిక సాంకేతికతతో పేద మహిళలని అసంఘటిత రంగంలో ఉన్న పెద్ద వ్యాపారస్తులకు దీటుగా పోటీగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలకు సబ్సిడీతో పాటు 90% రుణ సౌకర్యం 35% సబ్సిడీ కలదని తెలియచేశారు. మహిళలకు ఆర్థిక అభివృద్ధి చందే విధంగా ప్రభుత్వం ఎన్నో పథకాలను మహిళల ముందుకు తీసుకొస్తుందని తెలియజేశారు. ఈ అవకాశాలన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రూతు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఏపీఎం చంద్రకళ డి ఎం జి మధు సిసి చంద్రశేఖర్, మల్లికార్జున, కవిత, మండల సమైక్య ఓబిలు, గ్రామ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

భూములు స్వాహా చేస్తున్న శ్రీనివాసులుపై

చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గంలోని ఓబులవారిపల్లి మండలం గోవిందంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భూములను స్వాహా చేస్తున్న మంగంపేట పారిశ్రామికవేత్త శ్రీనివాసులు పైన కఠిన చర్యలు తీసుకొని భూములను కాపాడాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు గోవిందంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ నూకరాజు ధనలక్ష్మి, ఎంపిటిసి జగదాబి రమేష్ రాజు, సురేంద్ర రాజు, తదితరులు సంబంధిత కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.గోవిందంపల్లి గ్రామపంచాయతీలో సర్వే నెంబర్లు 502/1, 2, 3, 518 లో సుమారు 9 ఎకరాలు భూమిని కబ్జా చేసి రెవిన్యూ వారిని కూడా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు.దళితులకు ఇచ్చిన భూములను కూడ కబ్జా చేశారని పేర్కొన్నారు. 282/7,8,9,10 సర్వే నెంబర్లలో 4 ఎకరాల 15 శెంట్లు కబ్జా చేసి అక్కడే కంకర క్రషర్ మిల్లు కడుతున్నాడన్నారు.రెవిన్యూ వారు అడిగితే దొంగ డాక్యుమెంట్ చూపిస్తూ రెవిన్యూ వారిని తప్పుదోవపట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే గోవిందంపల్లి పంచాయతీలో సుమారు 100 పైగా ముగ్గురాయి పల్వరైజింగ్ మిల్లులు ఉన్నాయన్నారు.మిల్లులకు రాయి సరఫరా చేసే భారీ లారీల వలన దుమ్ము ధూళి లేచి స్థానిక ప్రజల మీద నివాసాల మీద పడడం వలన అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల పాలు అయ్యి ప్రాణాలు కోల్పోతున్నామన్నారు. సంపాదించిన డబ్బులు మొత్తం ఆసుపత్రికి ఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురి అయి అప్పులపాలయ్యామని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారు. పంట పొలాలపైకి , మా గ్రామంపైకి దుమ్ము ధూళి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారించి గల్లా శ్రీనివాసులు పై కఠిన చర్యలు తీసుకోకపోతే గోవిందంపల్లి గ్రామపంచాయతీ ప్రజలు అందరూ కలిసి జాతీయ రహదారి పై శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కంపరాజు ఆంజనేయరాజు,దక్షిరాజు చంద్రరాజు,జ్యోతి పెంచలయ్య,ఉప్పలపాటి సుబ్బరాజు, కంపరాజు రవిరాజు,నాగబోయిన రమణ తదితరులు పేర్కొన్నారు.

హరికృష్ణమ రాజు పార్థివదేహానికి

నివాళులు అర్పించిన చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండల పరిధిలోని తాళ్లపాక గ్రామపంచాయతీ, యాల్లా గడ్డలో పర్యటిస్తూ ఇటీవల తిరుపతికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన రాజంపేట అథ్లెటిక్స్ కోచ్ హరికృష్ణమ రాజు స్వగృహం నందు బుధవారం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రముఖ విద్యావేత్త,రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు. ఈసందర్భంగా జగన్‌రాజు మాట్లాడుతూ సౌమ్యుడు, వ్యక్తిని కోల్పోవడం బాధాకరం,ఈదుర్ఘటన నుంచి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకొని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాండురంగరాజు, రఘురామరాజు, శేషారెడ్డి, సూర్యనారాయణ రాజు, సురేష్, కేతా రాజశేఖర్, రాజేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర- గాలివీడు: మండలకేంద్రం పవిత్ర కుశావతి నదీ తీరాన వెలసిన శ్రీ గాలివీటి గంగమ్మ ఆలయ అభివృద్ధికి వీరబల్లి వాస్తవ్యులు గాలివీటి భాస్కర్ రెడ్డి కుమారుడు మదన్ మోహన్ రెడ్డి రూ.5 లక్షలు విరాళంగా అందించారు.బుధవారం వీరబల్లిలోని తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు నగదు మొత్తాన్ని అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఇంటి ఇలవేల్పుగా వున్న గాలివీటి గంగమ్మకు ప్రతీ ఏటా ఆనవాయితీగా పట్టువస్త్రాలు సమర్పిస్తున్నామన్నారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా ఈ నగదు మొత్తాన్ని అందజశామన్నారు.భవిష్యత్తులో అమ్మవారి ఆలయానికి మెరుగులు దిద్దేక్రమంలో మరింత సహకారం అందిస్తామన్నారు.ఈకార్యక్రమంలో హేమ కుమార్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి,మహేష్ బాబు,పూజారి సంపత్,బేబీ కుమార్,శివ, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ చేసే వ్యక్తి బిఎల్ఓ

విశాలాంధ్ర -రామసముద్రం: బియ్యం ఇంటింటికి పంపిణీ చేసే ఎండిఎంఓ రామసముద్రం మండలంలో ఓటర్ల తనిఖీ కార్యక్రమం చేపడుతూ బిఎల్ఓ పాత్ర పోషిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పటికే రెవెన్యూ అధికారులకు బిఎల్వోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే అందుకు విరుద్ధంగా రామసముద్రం మండలంలోని కేసి పల్లి పంచాయతీ గుంత ఏంబాడి గ్రామంలో వీఆర్వో శ్రీనివాసులుతో కలిసి బస్సుషెల్టరువద్ద ఓటర్లను తనిఖీ చేస్తున్నాడు. ఇంటింటికి తిరిగి గ్రామాలలో తనిఖీ చేస్తున్నట్లు చెబుతున్నారు . అయితే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ అధికారి నిర్లక్ష్యం వల్ల ఇలా జరుగుతున్నాయనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమంతంగా ఉండాలి

విశాలాంధ్ర - రామాపురం : సీజన్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక వైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో అంటువ్యాధులపై సర్వే కూడా నిర్వహించామని అందుకు సంబంధించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 150 కి పైగా రోగులు వస్తున్నారని అన్నారు ముఖ్యంగా వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశాలు నీటి మార్పు వల్ల ఇతరత్రా వ్యాధులు కూడా సోకే అవకాశం ఉందని ఆయన అన్నారు. తరచుగా వ్యాధుల సింటమ్స్ సోకినట్లయితే వెంటనే ప్రభుత్వ వైద్య అధికారి సంప్రదించి చికిత్సలు నిర్వహించుకోవాలని రక్తపరీక్షలు ఇతరత్రా అన్ని కూడా ఇక్కడే చేయడం జరుగుతుందని ఆయన అన్నారు అలాగే నీటిని కాచి తాగడం మంచిదన్నారు. దోమలు పెరిగే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ దోమతెరలు తప్పక వాడాలని ఆయన సూచించారు. ఇంటి పరిసరాలు వద్ద మురికి గుంటలు లేకుండా చేయాలని వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని ఆయన అన్నారు. మురికిగుంటల్లో డ్రైనేజీ కాలవల్లో బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయాలని ఆయన అన్నారు.

అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర - రాజంపేట : రాజంపేట పట్టణంలోని నాగుల మాను వీధిలో మొహర్రం నేల సందర్భంగా 7వ రోజు ఉత్సవాల్లో రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని పీర్ల చావడి వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలేశా, షామీర్ భాషా, రవాణా శాఖ డైరెక్టర్ గుల్జార్ భాష, రాజంపేట వార్డు కౌన్సిలర్ నవీన్ శెట్టి, రాజేష్, అవినాష్, కాజా మొహిద్దీన్, మున్నా, రహమతుల్లా, ఇమ్రాన్, సల్మాన్, హామీద్ ,సుధీర్, సుబ్బరాయుడు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర- గాలివీడు: మండలంలోని పూలకుంట గ్రామ పంచాయతీ పరిధిలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులందరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం సర్పంచ్, రాజంపేట పార్లమెంట్ రైతు కార్యదర్శి పార్థసారథి రెడ్డి బుధవారం పిలుపినిస్తూ ప్రతి ఇల్లు తిరిగి ఓటరు వేరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులందరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల చేరికపై గ్రామ టీడీపీ శ్రేణులందరూ దృష్టి సారించాలన్నారు. ఓటరు వెరిఫికేషన్ స్పెషల్ డ్రైవ్‌లో టీడీపీ గ్రామ నాయకులందరూ పాల్గొవడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాస్తున్నాడని ఆరోపించారు. ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు ప్రజల ఓట్లను జాబితా నుంచి తొలగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బి ఎల్ ఏ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు రామంజులు రెడ్డి, గోపాల్,కార్యకర్తలు, పార్టీ బూత్ ఏజెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం చుట్టూ కంపచెట్లు తొలగింపు

విశాలాంధ్ర-వీరబల్లి : దిగువరాచపల్లి గ్రామ సచివాలయం చుట్టు ప్రక్కల కంపచెట్లు గడ్డితో అల్లుకొని సచివాలయంలోకి పోవాలంటేనే ప్రజలు బయపడేవారు. సచివాలయంలోకి పాములు వచ్చే అవకాశం లేకపోలేదు. పరిస్థితులు అర్థం చేసుకున్న ఈఓపీఆర్డీ రామాచంద్రారెడ్డి జేసీబీ ట్రాక్టర్ సహాయంతో కంపచెట్లు గడ్డిని తొలగించారు. గుంతలు ఉన్నచోట ట్రాక్టర్‌తొ మట్టితోలించి చదును చేశారు.

చెత్తనుండి సంపద సృష్టించే కేంద్రం పరిశుభ్రం..

విశాలాంధ్ర-వీరబల్లి : దిగువ రాచ పల్లి పంచాయతి వంగి మళ్ళ కస్పలొ సర్పంచ్ , ఈఓపీఆర్డి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో తడిచేత్త పొడిచెత్త ద్వారా సంపద సృష్టించు కేంద్రాన్ని ట్రాక్టర్ ద్వారా శుభ్రం చేశారు. ప్రతి 250 కుటుంబాలకు ఒక గ్రీన్ అంబాసిడర్ ఉంటాడు.. ప్రతి ఇంటికి 2 బుట్టలు ఇచ్చారు. ఒకబుట్టలో తడిచెత్త ఒకబుట్టలో పొడిచెత్త ప్రభుత్వం ఇచ్చిన మూడుచెక్రల రిక్షాలో వేసుకొని చెత్త నుండి సంపద సృష్టించు కేంద్రానికి తీసుకురావాలి. తడిచెత్తను ఒకపక్క పొడిచెత్తను ఒకపక్క వేసి వర్మీ కంపోస్ట్ ద్వారా సంపద సృష్టించబడును. వచ్చిన ఆదాయం గ్రామ అవసరాలకు ఉపయోగిస్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగులమ్మ, ఈఓపీఆర్డీ రామచంద్రారెడ్డి, ఆర్‌డబ్లుఎస్ ఏఈ కృషయ్య, పంచాయతి సెక్రటరీ జగదీష్ పాల్గొన్నారు.

28 న జూనియర్ కళాశాల బంద్ పోస్టర్స్ విడుదల: ఏబీవీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ప్రభుత్వం ఇంటర్ విద్యను అటకెక్కించి, కార్పొరేట్ కు దాసోహమైన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా జూలై 28వ తేదీన బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోవేర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కళాశాలలో బంద్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ జే పీ నాగి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించి నీట్ ఐఐటీ ఎంసెట్ కోచింగ్ లను అనుభవం కలిగిన అధ్యాపకులతో వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అధిక ఫిజులు వసూలు చేస్తున్న జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ప్రభుత్వమే ఉచితంగా అందచేయాలని మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. బ్రాండ్స్ పేరుతో విద్య వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోని ఫిజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న 4వేలకు పైగా లెక్చరర్ పోస్టులను, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తునమన్నారు.ఏలాంటి అనుమతులు లేకుండా జెఈఈ, నీట్, కోచింగ్ పేరుతొ ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ చేస్తున్న ఆకాష్, ఆన్-అకాడమీ వశిష్ఠ సంస్థలను సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర అధ్యక్షుడు నందరాజ్, నాయకులు వంశీ ప్రశాంత్ ,హరిప్రసాద్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండ

- కోల్పోతున్న ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలి
- టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:పట్టణంలోని సుండుపల్లె రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు బాదితులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా నివాసాలు తొలగించడం చాల దారుణమని, బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని ఠాణా సర్కిల్ నుండి రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ లలో బాగంగా నివాసాలు కోల్పోయిన బాదిత కుటుంబాలను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అయన పరామర్శించడం జరిగింది. తమకు ఎటువంటి సమాచారం లేకుండా జేసిబి యంత్రాల సహాయంతో మా నివాసాలను తొలగించడం జరుగుతుందని బాధితులు రమేష్ రెడ్డి ఎదుట వాపోయారు. అభివృద్ధికి మేము ఎక్కడ అడ్డు పడడం లేదని తమకు సరైన సమాచారం ఇవ్వడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మా బాధలు కష్టాలు ఎవ్వరికి చెప్పుకోవాలో అర్థం కాలేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులు చేయడం చాల సంతోషదాయకం అన్నారు. అదే విదంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ తో ఆర్డీవో ,మున్సిపల్ కమీషనర్ ,తహసిల్దార్ లు అందుబాటులో ఉన్నప్పటికీ బాదితులకు సమాచారం ఎందుకు ఇవ్వకుండా నివాసాలు తొలగించారో అర్థం కావడం లేదన్నారు. కనీసం నష్టపోతున్న వారికీ నష్ట పరిహారం చెల్లించాల్సిన చిత్తశుద్ది అధికారులకు లేకపోవడం చాల బాధాకరం అన్నారు .బాదితుల కోసం హై కోర్టునైనా ఆశ్రయించి బాదితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని బాదితులకు బరోషా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష ,పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదర్ వలి, ఎస్‌కె హుసేన్ , మాజీ కౌన్సిలర్ మహబూబ్ భాష కొట్టే చలపతి,ఇనాముల్లా,అభుజర్,ఇలియాజ్, జావిద్,మాబుఅలీఖాన్ ,మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

40 లీటర్ల సారాయి స్వాధీనం- ఒకరు అరెస్ట్ కేసు నమోదు

విశాలాంధ్ర-పీలేరు: 40 లీటర్ల సారాయి స్వాధీనం, ఒకరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు.రాబడిన సమాచారం మేరకు పీలేరు మండలము, పీలేరు లోని ఆర్టీసీ నల్ల గుట్ట కాలనీ లో దాడులు చేయగా అదే కాలనీ కి చెందిన పి . వెంకటరమణ అను అతను మరియు అదే కాలనీ కి చెందిన భూదేవి సారా అను ఆమె, ఆమె ఇంటి ముందు 40 లీటర్ల సారాయి పెట్టుకొని విక్రయిస్తుండగా తమ రాకను గమనించి భూదేవి పారిపోగా వెంకటరమణ అను అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం అయినదని తెలిపారు. భూదేవి అను ఆమె ఈ కేసు నందు 2 ముద్దాయిగా ఇన్వాల్వ్ చేయడం అయినదని తెలిపారు. ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి సీఐ వై . గురు ప్రసాద్ తో పాటు ఎస్ ఐ.లక్ష్మి నరసయ్య,, కానిస్టేబుల్ లు లోకేష్, సుధాకర్, గంగా మహేశ్వరి లు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్ష కడప ఉక్కు నెరవేరే వరకు పోరాటం: సీపీఐ

విశాలాంధ్ర-వేంపల్లె: కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆర్థికంగానూ, సాంకేతికంగానూ సాధ్యం కాదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్సభలో ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి పరాకాష్టని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు తీవ్రంగా విమర్శించారు. బుధవారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసి గనులు, నీళ్లు, భూములు కేటాయించినప్పటికీ బ్రాహ్మణి యజమాన్యం పరిశ్రమ ఏర్పాటు చేయకుండా కేటాయించిన గనులను కొల్లగొట్టి, నిబంధనలను అతిక్రమించి అడ్డగోలుగా దొరికిపోయి పరిశ్రమ నిర్మాణం ఆగిపోయిందన్నారు. పరిశ్రమకు కేటాయింపులన్నీ రద్దుచేసి ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం జిల్లావ్యాప్తంగా పార్టీలకతీతంగా ప్రజలు ప్రజా%ఎ% సంఘాలు పెద్ద ఎత్తున సాగించిన పోరాటానికి నాటి యూపీఏ ప్రభుత్వం కడప ఉక్కు పరిశ్రమ రాష్ట్ర విభజన చట్టంలో చేర్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విభజన హామీలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కువ పార్లమెంట్ స్థానాలు తనకు ఇస్తే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కడప ఉక్కు పరిశ్రమ, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, జాతీయ హెూదా కలిగిన పోలవరానికి నిధులు, వెనకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోను దుగ్గిరాజపట్నం, రెవిన్యూ లోటు భర్తీ, విద్యా వైద్య రంగాల అభివృద్ధి ఈ అవసరమైన నిధుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటిన విభజన హామీలపై ఏ రోజు నోరెత్తి మాట్లాడలేని చేతగాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప రెండు కు రెండు పార్లమెంటు పదికి పది అసెంబ్లీ స్థానాలు కట్టబెట్టిన కడప జిల్లా ప్రజల ఆకాంక్ష ఉక్కు పరిశ్రమ స్థాపనకు కేంద్రంపై ఒత్తిడి చేసిన దాఖలాలు లేవన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టిన జగన్మోహన్ రెడ్డి జిల్లాలో ఓట్లు అడిగే నైతిక హక్కు కోల్పోయాడన్నారు సమావేశంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి భాష, జిల్లా సమితి సభ్యులు ఓబయ్య, సిపిఐ తొండూరు మండల కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో ఎస్ఎన్ కాలనీ దగ్గర ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల యజమానిపై చర్యలు తీసు కోవాలని ఐఎఫ్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి యాజమాన్యం శెట్టిపల్లి సాయికుమార్ డిమాండ్ చేశాడు. బుధవారం ఆ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న ఉస్మాన్ ఖాన్ అనే విద్యార్థిని ఓ ఉపా ధ్యాయుడు చదవలేదని విద్యార్థిని వాతలు పడే విధంగా చితక్కొట్టి మానసికంగా ఇబ్బంది పెట్టాడని ఆయన ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి పాఠశాల యాజ మాన్యంపై చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ నాయకులు నరేష్, అశోక్ రాయల్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిద్దాం.. డ్రాప్ అవుట్స్ లేకుండా చేద్దాం..

- మండల ప్రత్యేక అధికారి పి.రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పిందాం, డ్రాప్ అవుట్స్ లేకుండా చేద్దామని అన్నమయ్య జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి మరియు రాయచోటి మండలం ప్రత్యేక అధికారి పి.రాజశేఖర్ రెడ్డి గ్రామ సచివాలయం ఉద్యోగులను ఉద్దేశించి అన్నారు. బుధవారం మాధవరం-2 గ్రామ సచివాలయ కార్యాలయం సిబ్బందితో సమావేశమై సమీక్ష చేశారు.బడి ఈడు పిల్లలు ఎందుకు వెళ్ళాలేదని, డ్రాప్ అవుట్స్ ఎందుకున్నారని సిబ్బందిని ఆయన ప్రశ్నించారు.పాత సైకంవారిపల్లె నుండి మాధవరానికి వెళ్ళే రోడ్డు పాడైపోవడంతో గతంలో ఉన్న బస్సు సౌకర్యం కూడా నేడు లేనందున ఆడ పిల్లల రక్షణ దృష్టిలో పెట్టుకొని బడికి పంపడం లేదని తల్లి తండ్రులు చెప్పుతున్నట్లు సిబ్బంది ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి,బస్సు సౌకర్యం కోసం ప్రజాప్రతినిధులు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్డి సురేష్ బాబు, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, గ్రామ సచివాలయం కార్యదర్శి షేక్ సహజియ సుల్తానా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీలో విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శం

- వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకుడు మల తోటి నరేష్



విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలు వైయస్సార్ విద్యార్థి భాగం నాయకులు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న కొందరు ప్రభుత్వం పై బురద సర్లే కార్యక్రమం చేశారు ఈ రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రపంచ మన్ననలు అందుకుంటుంటే.. తట్టుకోలేక కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు ముందు ఎన్నడూ లేని విధంగా విద్యా వ్యవస్థ ఈ నాలుగు సంవత్సరాలలో విప్లవతకమైన మార్పు చెందింది అదే కాకుండా 66 వేల కోట్లు ఇదే వ్యవస్థ పై ఖర్చు చేశారు బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులు ఎలుగులు నింపినటువంటి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఒక్క పాఠశాల మూతపడకుండా ప్రభుత్వం చర్యలు.విద్యా వ్యవస్థపై ఇప్పటి వరకూ.. రూ.65 వేల కోట్లు ఖర్చు చేసిన సీఎం జగన్ బాబు హయాంలో మూతపడిన..1785 స్కూళ్లను తెరిపించిన ప్రభుత్వం మన ప్రభుత్వం ఫౌండేషన్ విద్యతో ప్రాథమిక విద్యన బలోపేతం చేశారు అదే కాకుండా 3వ తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్లతో బోధన.. పిల్లల్లో పెరిగిన ప్రమాణాలు కేంద్ర ప్రభుత్వం , ఇతర రాష్ట్రాలు..ప్రపంచం మొత్తం జగన్ సంస్కరణలు మెచ్చుకుంటుంటే. ఓర్వలేక ప్రతిపక్షాలు విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారని మల్లెతోట నరేష్ అన్నారు.

శివాలయం రోడ్డు పనులకు అడ్డుపడితే మూల్యం చెల్లించుకోకతప్పదు: టిడిపి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలోని 10వ వార్డు శివాలయం రోడ్డు పనులను అడ్డుకుంటే తగదని టీడీపీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు వెంగలరెడ్డి అన్నారు. బుధవారం 10వ వార్డు ప్రజలతో టీడీపీ నాయకులు శివాలయం రహదారి వెంబడి నడుచుకుంటూ బద్వేల్ మున్సిపల్ చైర్మన్ సాయికృష్ణకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించి సాయికృష్ణను ఓట్లు వేసి గెలిపించిన పాపానికి శివాలయం రోడ్డును అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 20ఏళ్ల నుండి రోడ్డు లేక చుట్టు పక్కల ప్రజలు అవస్థలు పడుతున్నారని సాయికృష్ణ తన రైస్‌మిల్లు కోసం రోడ్డును అడ్డుకోవడం ఏమిటంటూ నిరసన వ్యక్తం చేశారు. వీధుల వెంట ప్రజలతో మమేకమై కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు ఇన్‌ఛార్జి ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, మాధవరెడ్డి, వెంకటయ్య, మస్తాన్‌బాబు, ప్రతాప్‌రెడ్డి, రవి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కబ్జాదారులకు హద్దే లేదు..

- గోపవరం తహశీల్దార్ కార్యాలయానికి ఇబ్బందే లేదు
- సిపిఐ పట్టణ కార్యదర్శి పి.బాలు

విశాలాంధ్ర-బద్వేల్ : భూ కబ్జాదారులకు ఒక న్యాయం పేదలకు మరో న్యాయం అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శిపి.బాలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణం గోపవరం మండలం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు వాగులు, వంకలు చెరువులు ఆక్రమించండి నిర్మాణం చేయండి మాకు ఎలాంటి బాధ్యత లేదు. అభ్యంతరం లేదని చెప్పి గోపవరం రెవెన్యూ అధికారులు. మున్సిపాలిటీ అధికారులు అన్నచందంగా వ్యవహరిస్తున్నారని అదే పేదలు ఇల్లు లేని నిరుపేదలు ఒక్క సెంటు భూమిలో ఉంటే హుటాహుటిన అధికారులు చర్యలు తీసుకుంటారని అదే చర్యలు భూకబ్జాదారుల పైన ఎందుకు తీసుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గోపవరం మండలం స్థానిక శివాలయం ఎదురుగా సర్వేనెంబర్ 1011లో రాజమాత దేవాలయ పేరుతో దేవాలయ మైకంలో ఒకటి రెండు పట్టాలు చూపిస్తూ రజకులకుంటను సైతం ఆక్రమించి తన వ్యాపార రీత్యా గోడౌన్లు నిర్మాణాలు నిర్మిస్తూ రాజమాత రమేష్ నాకు ఎవరు అడ్డు చెప్పేది అని ధైర్యంగా పట్టపగలే తను నిర్మాణం చేపడుతూ వీఆర్వో కేశవను మేనేజ్ చేసి ఎమ్మార్వో ఆఫీస్ ను తన ఆధీనంలోకి తెచ్చుకొని నిర్మిస్తున్న నిర్మాణాలను గోపురం తాసిల్దారు చూస్తూ కళ్ళు లేని కబోది లాగా వ్యవహరిస్తున్నాడని ఆయన అన్నారు బద్వేల్ తాసిల్దార్ ఆయనే ప్రభుత్వ భూమి అని బోర్డు వేస్తాడు ఆయనే నిర్మాణం చేపట్టమని చెబుతాడు మళ్ళీ ఆయనే తిరిగి ఇది ప్రభుత్వ భూమిని ఎండార్స్మెంట్ ఇస్తాడు కాబట్టి ఇప్పటికైనా ఉన్నత అధికారులు గోపవరం తాసిల్దార్ కార్యాలయంపైన విచారణ చేపట్టాలని అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలను అడ్డుకట్ట వేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పి వెంకటరమణ, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, కార్యవర్గ సభ్యులు సంజీవ్ సుబ్బారెడ్డి.సుబ్బరాయుడు, మునిరత్నం, రవణ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పై అవగాహన

విశాలాంధ్ర-పీలేరు:ప్రధానమంత్రి ప్రధానమంత్రి ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం పై స్థానిక సి ఎల్ ఆర్ సి భవనంలో మదనపల్లి తంబళ్లపల్లి,ములకలచెరువు ఆర్ బి కే సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్రబాబు మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా స్థిరపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో వారికి ఉన్న పరిజ్ఞానాన్ని ఆధునిక పరిజ్ఞానాన్ని జోడించి వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సంకల్పించిందని తెలియజేశారు . 18 సంవత్సరాలు నిండిన మహిళలు పురుషులు ఎవరైనా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తమ పరిశ్రమ అభివృద్ధికి లేదా నూతన పరిశ్రమ స్థాపనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజంలో ఫుడ్ ప్రాసెసింగ్ కి ఉన్న డిమాండ్ అంతా కాదని చెప్పుకొచ్చారు వ్యాపార అభివృద్ధికి కావలసిన పరికరాల కొనుగోలుకు అయ్యే ఖర్చులో 10 శాతం మాత్రమే లభించాలని పెట్టుబడిగా ప్రభుత్వం 35 శాతాన్ని సబ్సిడీగా 55 శాతాన్ని రైతు బ్యాంకు నుండి రుణం పొందవచ్చు అని తెలియజేశారు పరిశ్రమల ఏర్పాటుకు 10 లక్షలు లేదా పాసింగ్ రంగానికి సంబంధించి మూలధనంలో 35 శాతం రైతు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు .బియ్యం పిండి రైస్ బ్రాన్ ఆయిల్ న్యూడిల్స్ బియ్యం పిండి ప్యాకెట్స్ అప్పడాలు తయారీ మామిడి జ్యూస్ తయారీ వేరుశెనగ పప్పు తయారీలో చాక్లెట్ అటుకులు తదితర ఆహార ఉత్పత్తులు తయారు చేసుకునేందుకు తగిన మూలధనాన్ని లోన్ రూపంలో సబ్సిడీ రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేసి తెలియజేయవలసిందిగా .పీఎంఫ్ స్కీమ్ ఉద్దేశము దానికి సంబంధించిన అర్హతలు, కావలసిన డాక్యుమెంట్స్ ఏ విధంగా అప్లై చేయాలో వీటి గూర్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మహిళలకు ఇది మంచి అవకాశం అని కావున అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు మండలంలోని ప్రతి మహిళ సంగం సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి , జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజ్ ,జిల్లా ఉద్యాన అధికారి రవి చంద్ర బాబు మరియు డీపీఎం ,ఏపీఎం,డిఅర్ పి మారుతి మహేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలలో వాసవి క్లబ్ గ్రేటర్,వాసవి కపుల్స్ క్లబ్

విశాలాంధ్ర-పీలేరు: పలు కార్యక్రమలలో వాసవి క్లబ్ గ్రేటర్,వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్తంగా పాల్గొనడం జరిగిందని వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు వాసవి క్లబ్ గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్తంగా బుధవారము ఉదయం 9:00 గంటలకు పీలేరులో గల చిత్తూరు రోడ్డులో ఉన్న బాలికల గురుకుల పాఠశాల యందు ప్రకృతి సేవా మరియు విద్యా సేవ నిర్వహించి అక్కడ వంద నోట్ పుస్తకములు మరియు 50 మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టడం జరిగినది మరియు 450 మంది పిల్లలకు పెన్స్, చాక్లెట్స్ ను వితరణ చేయడం జరిగినదని తెలిపారు.బాలికల గురుకుల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కరుణ మరియు వైస్ ప్రిన్సిపాల్ సుజాత మాధవి సహకారముతో నిర్వహించడం జరిగినదని తెలిపారు.అలాగే గవర్నర్ అధికారిక పర్యటన లో భాగంగా గవర్నర్ చేతుల మీదుగా ఊరికి నలువైపులా 4 వెల్కమ్ బోర్డులను ఓపెనింగ్ చేయించడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ వెలవలూరి వెంకటేష్,వైస్ గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు, క్యాబినెట్ సెక్రటరీ కనుమర్లపూడి ప్రభాకర్ రావు ,క్యాబినెట్ ట్రెజరర్‌లి ఏ.వి శివ ప్రసాద్,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పామిడి నాగరాజు,జోన్ చైర్పర్సన్ పామిడి జయచంద్ర, వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు,సెక్రటరీ అమూరిశివ ఫణేష్,ట్రెజరర్ కొత్త మాసి గోవర్ధన్ ప్రసాద్,వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆమూరి మహీధర్,సెక్రటరీ బొగ్గరపు వెంకట సురేష్,ట్రెజరర్ ఆమూరి శంకర్నాథ్,మరియు సభ్యులు బచ్చు, సుబ్బరాజా శెట్టి,కొత్త కృష్ణమూర్తి,రాచపల్లి అనిల్,సకల హరి, అమర సత్యం,మరియు సభ్యులు పాల్గొనడం జరిగినదని తెలిపారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యంకాదని చెప్పడం సిగ్గుచేటు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యంకాదని చెప్పడం సిగ్గుచేటని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కడపలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. బిజెపి అధికారం చేపట్టి సుమారు 8ఏళ్ల పాటు సాగదీసి తిరిగి ఉక్కు సాధ్యంకాదని చెప్పడం శోచనీయమన్నారు. కడప జిల్లా లో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి కావలసిన భూమి,నీరు,విద్యుత్,రవాణా సౌకర్యాలు,సున్నపురాయి, డోల మైటు ఇలా అన్ని అనుకూలతలు ఉన్నాయన్నారు. చింతకొమ్మదిన్నె మండలంలో కొప్పర్తిలో వద్ద 2,927 ఎకరాలు భూమికి సంబంధించి జమ్మలమడుగు మండలం మాగ్నటైట్ కు సంబంధించి జిల్లాలో కొంత,పొరుగు జిల్లాలలో కావలసిన వనరులు కూడా ఉన్నాయని తెలిపారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 6 నెలల లోపు సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లా లో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ 9 సంవత్సరాలుగా ఆ ఊసేలేదని తెలిపారు. ఇప్పుడేమో చావు కబురు చల్లగా చెప్పినట్లు సాంకేతికంగా,ఆర్థికంగా సాధ్యం కాదని కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చెప్పడం గర్హనీయం. దురదృష్టకరమని తులసి రెడ్డి అన్నారు బిజెపి రాష్ట్రానికి పట్టిన శనిగ్రహం.రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం చేసింది...ప్రత్యేక హెూదాకు పంగనామాలు పెట్టిందన్నారు. రాయలసీమ,ఉత్తరాంధ్ర కు ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలిచ్చిందని, పోలవరాన్ని ప్రశ్నార్థకం చేసిందని దుయ్యబట్టారు. విభజన చట్టం లోని అనేక అంశాలను అమలుచేయలేదని తెలిపారు. కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తె సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లా లో ఉక్కు కర్మాగారం నిర్మిస్తుందని, అలాగే చట్టం లోని అన్ని అంశాలను అమలు చేస్తుందని తులసిరెడ్డి పేర్కొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-సంబేపల్లి : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని ఏపీ గవర్నమెంట్ క్రియేటివిటీ కల్చరల్ అకాడమీ వార్డ్ మెంబర్ ఎం నిర్మల అన్నారు. బుధవారం సంబేపల్లి మండలం గుట్టపల్లి పంచాయతీలో అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చిదంబరం రెడ్డి అభ్యర్థన మేరకు గౌరవ కమాండర్ అమిత్ కుమార్ బాటి 53 ఆర్డి ఐటిబి పోలీస్ ప్లానిటేషన్ వారు డ్రైవ్ అని వారి ఆధ్వర్యంలో గుట్టపల్లి సోమవారం గ్రామాలలో రహదారులు సచివాలయాల సముదాయాలు దేవాలయాల దగ్గర ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ భూముల దగ్గర విడివిడిగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి వర్షాలను ఆహ్వానిద్దాం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని మండలమంతా జయప్రదం చేయాలని మండల ఎంపీపీ ఆవుల నాగ శ్రీలక్ష్మి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలకు సర్పంచ్లకు పిలుపునిచ్చారు.

ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమే

- విద్యార్థులకు శాపమా
- తల్లిదండ్రుల ఆశయాలు నిరాశే

విశాలాంధ్ర- గుర్రంకొండ: విద్యకు నేడు సమాజంలో మొదటి ప్రాధాన్యత ప్రతి తల్లిదండ్రులు ఇస్తున్నారు గురువే దేవంగా భావించి పిల్లలకు పాఠాలకు పంపుతున్నారు . తమ పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల అంటూ దృఢ సంకల్పంతో తల్లిదండ్రులు అనేక కలలు కంటున్నారు. శిల్పి ఏ విధంగా రాయిని పూజించే ఆరాధ దేవునిగా మలుచుతాడు ఉపాధ్యాయుడు తమ పిల్లల భవిష్యత్తునే మారుస్తారని ఆశతో తల్లిదండ్రులు గంపెడు ఆశ పెట్టుకుని పాఠశాలకు పంపుతున్నారు.

విద్యపై ప్రభుత్వ పథకాలు భేష్

తల్లిదండ్రుల ఆశయాలను నీరుగాచకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్య దేశానికి అభివృద్ధి అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టని అనేక రకాల వేల కోట్లు విద్యపై ఖర్చు చేస్తున్న నాడు నేడు పాఠ్యపుస్తకాలు స్కూల్ బ్యాగ్ బెల్ట్ షూ యూనిఫామ్ విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు రాగి జావా కంప్యూటర్స్ ల్యాబ్ ఇలాంటివి ఎన్నో బృహత్తరమైన పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి అవకాశం కల్పించింది ఉపాధ్యాయులు విద్య పట్ల నిర్లక్ష్యంతో 2023 పదవ తరగతి ఫలితాలు తల్లిదండ్రులను నిరాశ నే మిగిలిచాయి. గుర్రంకొండ జడ్.పి.హెచ్.ఎస్ తెలుగు పాఠశాల మొత్తం విద్యార్థులు 132 లో 65 పాస్ 67 ఫైల్ చెరలోపల్లి 38 విద్యార్థులకు గాను 16 పాస్ 22 ఫైల్ ఎల్లుట్ల 19 విద్యార్థులలో 13 పాస్ ఆరు ఫైల్ గుర్రంకొండ ఉర్దూ 73 విద్యార్థులలో 31 పాస్ 42 ఫైల్ మర్రిపాడు పాఠశాలలో 20 విద్యార్థులలో 12 పాస్ 8 ఫైల్ తరిగొండ పాఠశాలలో 70 మందిలో 39 పాస్ 31 ఫైల్ టి పసలవాళ్ళపల్లి పాఠశాలలో 37 మంది విద్యార్థులలో 8 పాస్ 14 ఫెయిల్ ఏపీ ఆర్ ఎస్ గుర్రంకొండ 37 విద్యార్థులలో 31 పాస్ ఆరు ఫెయిల్, మండలంలో 386 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 196 మంది ఉత్తీర్ణత సాధించి 190 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం గమనార్హం. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపల పాఠశాలలోని ఉపాధ్యాయుల నిర్లక్ష్యమా ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెడుతున్నా మండలంలో ఈ స్థాయిలో విద్యార్థులు ఫెయిల్ కావడానికి కారణాలు ఇప్పటికైనా తెలుసుకొని 2024 పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలని తల్లిదండ్రుల్లో ఆశిస్తున్నారు.

దళితోద్యమ దళపతి కత్తి పద్మారావు

బాస్ డైరెక్టర్ పోతబోలు రెడ్డెప్ప

విశాలాంధ్ర- మదనపల్లె రూరల్: కారంచేడు - చుండూరు దళితుల వెచ్చని నెత్తుటి నుండి ఉద్భవించి, కుల సమస్యను అంతర్జాతీయ వేదికలపై వినిపించిన, తొలి దశ దళిత మహెూద్యమాని దళపతిగా వ్యవహరించిన మహానేత డాక్టర్ కత్తి పద్మారావు అని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) డైరెక్టర్ ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప స్పష్టం చేశారు. దళితోద్యమ నిర్మాత, మహోపాధ్యాయుడు, మహాకవి కత్తి పద్మారావు 70వ జన్మదినాన్ని, ఈనెల 29న పొన్నూరులోని లంబినివనం నందు కులనిర్మూలనా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం ఉదయం స్థానిక బాస్ కార్యాలయం నందు బాస్, వీసీకే పార్టీ నాయకులు ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ, పరమపూజ్య బాబాసాహెబ్ అంబేద్కర్ చేపట్టిన కులనిర్మూలనా పోరాటాన్ని, నాలుగు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా ముందుకు నడుపుతున్న మహెూన్నత ఉద్యమ శిఖరం కత్తి పద్మారావు అని చెప్పారు. అయన జన్మదినాన్ని పురస్కరించుకొని, పొన్నూరులో నిర్వహిస్తున్న కులనిర్మూలనా దినోత్సవానికి రాష్ట్ర వ్యాప్తంగా వున్న అంబేద్కరిస్టులందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. శివప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్, బాస్ నేతలు రిటైర్డ్ డిప్యూటీ జైలర్ బురుజు లక్ష్మీనారాయణ, రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. చంద్రయ్య, రాయల్ సూర్య, తెట్టు శ్రీనివాసులు, అగరం నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.